ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, నవంబర్ 22, 2021

MONDAY, THE 22ND NOVEMBER, 2021

15వ శా.స. 7వ సమావేశం, సంపుటి-7 సంచిక-6

15th L.A. 7TH SESSION, VOL - 7 NO- 6

శక సంవత్సరం-1943, కార్తీకం-18

18 -KARTHIKAM, 1943 – S.E.

శాసనసభ సచివాలయం

వెలగపూడి

అమరావతి – 522 238.

LEGISLATURE SECRETARIAT

VELAGAPUDI

AMARAVATI- 522 238.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం.విజయరాజు శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీమతి కె.భారతి శ్రీమతి డి.విజయ కుమారి శ్రీమతి జి.భారతలక్ష్మి శ్రీ ఆర్.శ్రీనివాసరావు శ్రీమతి వై.వి.రజని శ్రీ వి.విశ్వనాథం శ్రీ ఎం.ఈశ్వరరావు శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(15వ శాసనసభ)

(ఏడవ సమావేశం – మూడవ రోజు)

సోమవారం, నవంబర్ 22, 2021

సభ ఉ.గం.9.10లకు ప్రారంభమైనది

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

పుట సంఖ్య

1. సభ ప్రారంభం (ఉ.గం.9.10లకు) 5

2. గౌ.సభాపతిచే ప్రకటన 5

3. వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు 5–26

4. ప్రభుత్వ బిల్లు సభలో ప్రవేశపెట్టుట 26

   1. The Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Bill, 2021

5. రాష్ట్రంలో వరద పరిస్థితులపై గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటన 27–30

6. ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట 30–36

   2. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021
   3. The Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Amendment) Bill, 2021
   4. The Andhra Pradesh Bovine Breeding (Regulation of Production and sale of Bovine Semen and Artificial Insemination Services) Bill, 2021.
   5. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2021
   6. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2021
   7. The Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2021
   8. Sri Venkateswara Institute of Medical Sciences (Amendment) Bill, 2021
   9. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2021
   10. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021
   11. The Andhra Pradesh Education (Amendment) Bill, 2021
   12. The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2021
   13. The Municipal Corporations (Amendment) Bill, 2021

7. ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట, చర్చ, ఆమోదం 36–49

   14. The Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021

8. సభ వాయిదా (మ.గం.3.15ని.లకు) 49

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
VELAGAPUDI, AMARAVATI
MONDAY, THE 22ND NOVEMBER, 2021

***

(The House assembled at 9.10am with the Hon'ble Speaker in the Chair)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభకు హాజరు కాలేదు)

ప్రకటన

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఒక ముఖ్యమైన ప్రకటన. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు చేపట్టేందుకు గాను పలువురు మంత్రులు జిల్లాలకు వెళ్లిన కారణంగా వారికి సంబంధించిన ప్రశ్నలు వాయిదా వేయడమైనది. On their request, 1331(1),1355(2),1363(3),1374(5), 1416(6), 1404(7) మరియు 1386(10) ప్రశ్నలు వాయిదా వేయడమైనది.

దిశ యాప్

ప్రశ్న నెం. 1381(4)

సర్వశ్రీ / శ్రీమతి విడదల రజిని, ఆర్.కె.రోజా, రెడ్డి శాంతి, జొన్నలగడ్డ పద్మావతి, కె.వి. ఉషశ్రీచరణ్, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో దిశ యాప్ ప్రయోజనం గురించి ప్రభుత్వం మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందా;

ఆ) అయితే, యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న మహిళల సంఖ్య మరియు ప్రారంభం నుండి యాప్ ద్వారా ప్రయోజనం పొందిన మహిళల సంఖ్య ఎంత;

ఇ) రాష్ట్రంలో దిశ చట్టం క్రింద ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ల సంఖ్య వివరాలు ఏమిటి; మరియు

ఈ) చట్టం క్రింద నియమించిన మహిళా సిబ్బంది మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంఖ్య వివరాలేమిటి?

గౌరవ హోం శాఖ మంత్రి శ్రీమతి మేకతోటి సుచరిత గారి సమాధానం

అ) అవునండి.

- ప్రభుత్వం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు 29-06-2021 తేదీన దిశ యాప్ డౌన్‌లోడ్స్‌పై సామూహిక ప్రచారం నిర్వహించారు.
- అవగాహన కల్పించడానికి గ్రామ / వార్డు సచివాలయాల మహిళా పోలీసులు ప్రతి గృహాన్ని దర్శించారు.

- పి.ఎస్.స్థాయి, సర్కిల్ స్థాయి మరియు ఎస్‌డిపిఓ యూనిట్లలోని పోలీసు అధికారులందరూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.
- యూనిట్ స్థాయి అధికారుల కూడా దిశ యాప్‌పై వివిధ కార్యక్రమాల్లో అవగాహనా కార్యక్రమాలు కల్పించారు.
- స్వయం సహాయక బృందాలు కూడా దిశ యాప్ అవగాహనా కార్యక్రమాలలో పాల్గొన్నాయి.
- అవగాహన కల్పించడానికి అన్ని ప్రముఖ ప్రదేశాలలో కటౌట్స్, బ్యానర్లు మరియు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమయింది.

ఆ)

- డౌన్‌లోడ్ చేయబడిన మొత్తం సంఖ్య 89,10,857
- ఏర్పాటు చేసిన ఎస్ఓఎస్‌ల మొత్తం 4,39,542
- చర్య తీసుకోదగినవి 6,840
- నమోదైన ఎఫ్ఐఆర్‌లు 863

ఇ) దిశ ఇనీషియేటివ్ క్రింద, హెల్ప్ డెస్క్‌లు, కౌన్సిలింగ్ మరియు రిసెప్షన్ రూమ్, వాష్ రూమ్, ఫీడింగ్ రూమ్ మరియు త్రాగునీటి సదుపాయాల వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొత్తం 18 మహిళా పోలీస్ స్టేషన్లను దిశ మహిళ పోలీస్ స్టేషన్లుగా స్థాయిని పెంచడమయింది.

ఈ)

- మంజూరైన 15,004 పోస్టులకు గాను 14,944 పోస్టుల భర్తీకి రెండుసార్లు నోటిఫికేషన్ జారీ చేయడమయింది. ఇప్పటివరకు 14,194 మంది మహిళా పోలీసులు పనిచేస్తున్నారు.
- మహిళా కోర్టులు మరియు పోక్సో కోర్టుల కోసం 19 మంది ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నియమించబడ్డారు.

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI) (పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు గౌరవ హోం మినిస్టర్‌గారు ఈ దిశ చట్టానికి సంబంధించి మేము అడిగిన ప్రశ్నకు చాలా క్లుప్తంగా సమాధానం చెప్పారు. మినిస్టర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు దిశ చట్టం మనం ఏర్పాటు చేసుకోడానికి గల కారణం, మన పక్క రాష్ట్రమైన తెలంగాణలో జరిగిన దుర్మార్గమైన సంఘటనకు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు చలించి ఒక అన్నగా, ఒక తండ్రిగా ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలకు తగిన భద్రత కల్పించాలనే ఉద్దేశంతో దిశ చట్టాన్ని తీసుకొచ్చారు. శాసనసభలో మరియు మండలిలో కూడా చట్టం చేసి పార్లమెంట్‌కు పంపించడం జరిగిందన్న విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఒక గిరిజన శాసనసభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాకు చాలా సందర్భాల్లో కాలేజీకు వెళ్తున్న పిల్లలు, ఇంట్లో ఉన్న వర్కింగ్ ఉమెన్,

ఇంట్లో ఉన్న గృహిణులు, అనేక సందర్భాల్లో వివక్షకు గురై, అనేక రకాలుగా అత్యాచారాలకు గురవుతున్న సంఘటనల్లో భాగంగా, ఈ రోజు మన రాష్ట్రంలో ఈ దిశ చట్టాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఈ రోజు దిశ యాప్‌ను మనం క్రియేట్ చేసుకుని ప్రతి పోలీసు స్టేషన్‌లో మనకంటూ ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాం. మనకున్న 13జిల్లాల్లో దాదాపు 18దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఏదైనా సంఘటన మనకు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులు రెస్పాండ్ అయి అక్కడున్న మహిళకు గానీ, అదే విధంగా ఆడపిల్లకు రక్షణ కల్పించిన ఈ దిశ చట్టం వలన మేము చాలా సంతోషిస్తున్నాము.

ముఖ్యమంత్రిగారు మహిళల పట్ల ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎందుకంటే ఒక మహిళ కంటతడి పెట్టుకోకూడదని పెద్దవాళ్లు చెబుతూ ఉంటారు. ఇంటి ఆడపిల్ల కంటతడి పెట్టుకుంటే ఇంటికి అరిష్టం అంటారు. అదే విధంగా రాష్ట్రంలో ఆడపిల్లలు కంటతడి పెట్టుకుంటే రాష్ట్రానికి అరిష్టం అని ఆయన భావించారు. కాబట్టే ఈరోజు ఇంత చక్కని చట్టాన్ని చేశారు. ఈ సందర్భంగా మీద్వారా గౌరవ మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఈ రోజు గిరిజన, మారుమూల ప్రాంతాల్లో కనీస నెట్‌వర్క్ లేని గ్రామాలు చాలా ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు పోలీసులను అప్రోచ్ అవ్వాలంటే, వాళ్ల అమాయకత్వం కావచ్చు, పోలీసు స్టేషన్‌లో అడుగు పెట్టాలంటే, భయాందోళన పరిస్థితిలో వెళ్లి వాళ్లకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకునే పరిస్థితులు కూడా లేవు. మనకు జూనియర్, డిగ్రీ కళాశాలలున్నాయి. అదే విధంగా ఎడ్యుకేషన్ సిస్టంలో స్కూల్స్, హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి కాబట్టి సంబంధిత అధికారుల ద్వారా ఈ చట్టం గురించి అవగాహన కల్పించాలని మా గిరిజన ప్రాంతం తరఫున, మహిళల తరఫున మంత్రిగారిని కోరుతున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల ఏరకంగా వివక్ష చూపించారనేది గతంలో మనం చూశాం. ఎందుకంటే లాస్ట్ టైం కూడా మేము మాట్లాడాము. ఒక మహిళా అధికారి అయిన వనజాక్షిని జుత్తు పట్టి ఈడ్చుకుని వెళ్లారు. ఆరోజు తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, అధికారం ఉందనే పొగరుతో మహిళలను ఏవిధంగా కించపరిచారో, పెందుర్తిలోని ఒక దళిత మహిళను వివస్త్రను చేసి ఏవిధంగా అవమానపరిచారో అందరికీ తెలుసు. ఒక మంచి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇన్ని రకాలుగా చట్టాలను తీసుకొచ్చి, ఇన్ని రకాలుగా మాకు భరోసా, అండ కల్పిస్తున్నప్పటికీ వారు ప్రతిపక్షంలో ఉండి భయం లేకుండా చాలా సందర్భాల్లో ఇక్కడున్న మహిళా శాసనసభ్యురాళ్ల మీద, మహిళా మంత్రుల మీద ఎంతో అనుభవం ఉందని చెప్పుకొని, ఎన్నోసార్లు మంత్రులుగా, పార్లమెంట్ సభ్యులుగా చేసిన వాళ్లు చాలా కించపరిచే విధంగా మాట్లాడుతున్న మాటలకు మేము చాలా బాధపడుతున్నాము. ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థానంలో ఉండి, సమాజంలో వాళ్లకంటూ ఒక బాధ్యత ఉన్నప్పుడు, అవతలి వ్యక్తికి ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తులే ఈ రోజు మహిళలను కించపరిచే విధంగా ప్రతిపక్షం వాళ్లు మాట్లాడుతున్న మాటలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. చట్ట రీత్యా వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మహిళలకు తగిన ప్రోత్సాహం ఇస్తూ, ముందుకు నడిపిస్తూ ఇలాంటి చట్టాలు చేసి మాకు ఈ రోజు భద్రతగా నిలిచినందున మా మహిళా సోదరీమణులందరి తరపున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

ఉ.9.20

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా, దిశ యాప్ గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి, గౌరవ ముఖ్యమంత్రికి, హోం మంత్రికి నమస్కారాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం గౌరవ మంత్రివర్యులు, గౌరవ శాసనసభ్యులందరినీ ఇంక్లూడ్ చేసి అన్ని జిల్లాలలో అవేర్‌నెస్ క్యాంప్‌లు పెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో ఎస్పీ స్థాయి నుంచి డిఎస్పీ స్థాయి వరకూ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో అందరూ పాల్గొన్నారు. దిశ యాప్‌పై అవగాహన కలుగజేసినప్పటికీ శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి గారు చెప్పినట్లుగా గిరిజన, కొండ ప్రాంతాలలో నెట్‌వర్క్ సౌకర్యం లేక ఆ ప్రాంత ప్రజలు ఆ యాప్ గురించి సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడంలో వెనుకబడి ఉన్నారని తమరి ద్వారా మంత్రివర్యులకు తెలియజేసుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాలలో నెట్‌వర్క్ సౌకర్యం లేని కారణంగా దిశ యాప్‌కు సంబంధించిన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామీణ మహిళలు ఇప్పుడిప్పుడే దిశ చట్టంపై పోలీసు స్టేషన్‌లో మహిళా పోలీసుల సమక్షంలో మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం మహిళలకు ప్రత్యేకించి హెల్ప్‌డెస్క్‌లను పెట్టడంపై మహిళలు చాలా సంతోషిస్తున్నారు. ఆ హెల్ప్ డెస్క్‌లలో మహిళలు వారి బాధలను, ఆలోచనలను చెప్పుకునే అవకాశం కలిగింది. జిల్లాల వారీగా 18 దిశ పోలీసుస్టేషన్లు, ఏరియా హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్‌లో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ రోజుల్లో అందరికీ దిశ యాప్‌పై అవగాహన కలిగించడమే కాకుండా మరింత బాధ్యతగా అధికారులతో శాసనసభ్యులకు మరొక్కసారి సమావేశాలు ఏర్పాటు చేయమని తమరి ద్వారా కోరుకుంటున్నాం. గ్రామ సచివాలయాలలో ఉన్న మహిళ పోలీసుల్ని పోలీసు శాఖలో యాడ్ చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై అందరం సంతోషిస్తున్నాం. మహిళా పోలీసుల్ని గ్రామాలలో నియమించడం వలన ఇప్పుడిప్పుడే తగాదాలు తగ్గుతున్నాయి. మద్య నియంత్రణకు అవకాశం పెరగడం వలన మహిళలు, ఆడపిల్లలు బయటకు ధైర్యంగా రాగలుగుతున్నారనేది మన ప్రభుత్వంలో స్పష్టంగా తెలుస్తోంది. గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి చాలా తేడా తెలుస్తోంది. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాయంకాలం అయ్యేసరికి మహిళలు రోడ్ల మీద ఉండడం, బండ్ల మీద వెళ్లేటపుడు చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండేవి. అటువంటి సందర్భాలలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా, తెలంగాణాలో జరిగిన సంఘటనకు చలించి దేశ చరిత్రలోనే ఎవ్వరూ ఆలోచించని విధంగా దిశ చట్టాన్ని తీసుకురావడానికి అవకాశం కల్పిస్తే దానిని కూడా తెలుగుదేశం ప్రభుత్వం శాసనమండలిలో వారికున్న బలంతో దిశ బిల్లును తిరస్కరించినందుకు రాష్ట్ర ప్రజలు వారికి బుద్ధి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి దిశ

చట్టాన్ని అమెండ్ చేస్తూ తిరిగి శాసనసభలో ప్రవేశపెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి మహిళల పట్ల బాధ్యత, భద్రత, రక్షణ పట్ల ఎంతగానో ఆలోచించిన వ్యక్తి. మా మహిళల హృదయాలలో గౌరవ ముఖ్యమంత్రి చిరస్థాయిగా ఉంటారు. ఇటువంటి మంచి చట్టం రావాలని మహిళలందరి తరఫున కోరుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (చోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా, దిశ యాప్‌పై ఒక క్లారిఫికేషన్ అడుగుదామని అవకాశాన్ని కోరాను. ఇది ఒక అద్భుతమైన చట్టం అని అందరికీ తెలుసు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి గారు కూడా మహిళల పట్ల, వారి భద్రత పట్ల, రక్షణ పట్ల, చదువుతున్న విద్యార్థినుల పట్ల ఎంతో ఆకళింపు, అవగాహన చేసుకుని, స్థితిగతులను అర్థం చేసుకుని దిశ చట్టాన్ని తీసుకువస్తే మా జిల్లాలో మాఐ మంత్రిగా పనిచేసిన ఒక వ్యక్తి తప్ప తాగి దిశ యాప్ గురించి చాలా అవహేళనగా మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ అవగాహన రాహిత్యంతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డిగారు ఒక మంచి చట్టాన్ని తీసుకువచ్చారు అని ప్రతిపక్షం మనసులో అనుకున్నా, ఈ చట్టం మహిళలకు రక్షణ, భద్రత కలిగిస్తుందని అనుకున్నా, దీనివల్ల మహిళలకు మేలు జరుగుతుంది, మంచి చట్టాన్ని తీసుకువచ్చారని పూర్తిగా అర్థం చేసుకున్నా, బయటికి మాత్రం దీనివల్ల ఏం ఉపయోగం లేదని వాళ్లు అంటున్నారు. దిశ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదని, కోర్టులు కూడా ఈ చట్టాన్ని అంగీకరించలేదనే రీతిలో వారు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రికి ఎక్కడ పేరు, ప్రతిష్ట వస్తుందోనని, ఎక్కడ మహిళా చెల్లెమ్మలు జగన్మోహన్‌రెడ్డి గారికి అండగా ఉంటారనో, ఆయనను అన్నగా భావిస్తారన్న భయంతో వారు అవహేళన చేస్తున్న విధానాన్ని సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కళావతి గారు చెప్పినట్లుగా దిశ యాప్‌పై అవగాహన కోసం తప్పనిసరిగా మరొక్కసారి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్న పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులను, ప్రజల పట్ల బాధ్యత ఉన్న వారందరికీ అవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించే విధంగా మరొక్కసారి జిల్లా వ్యాప్తంగా పిలుపునివ్వాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ధర్మశ్రీగారు మీకు ఎవరి వల్ల అయినా ఇబ్బంది ఉంటే ఈ దిశ యాప్‌ను మీరు వాడుకోండి. సంబంధిత సభ్యుల ఆందోళన ఏమిటంటే interior tribal villages లో nook and corner villages లో నెట్‌వర్క్ ప్రాబ్లమ్ ఉందని దానిని ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం ప్రభుత్వ పరంగా చెయ్యాలని నా విజ్ఞప్తి.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా, ఈ రోజు దిశ యాప్ మహిళా భద్రతకు ఒక భరోసాగా నిలుస్తుంది. పదకొండు లక్షల డౌన్‌లోడ్స్ ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చెయ్యడం వలన ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 89,10,857 మంది ఈ దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇది వరకు పోలీసులు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నుండి ఈ యాప్ ద్వారా మనం ఎస్ఒఎస్ బటన్

నొక్కినట్లైయితే కేవలం ఆరు నుండి పది నిమిషాలలోపే పోలీసులు మన దగ్గరకు చేరుకునే ఒక గొప్ప వ్యవస్థను రూపొందించారు. అవగాహన కార్యక్రమాల గురించి చెప్పాలంటే మహిళా పోలీసుల్ని, వాలంటీర్లందరినీ ఇన్వాల్వ్ చెయ్యడం ద్వారా వాళ్లు ప్రతి ఇంటికి వెళ్లి అవకాశం ఉన్న ప్రతి సెల్‌ఫోన్లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి దానిని ఏ విధంగా ఉపయోగించుకోవాలనో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పారు. అంతే కాకుండా కాలేజీలు, యూనివర్శిటీలలోని యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థినులందరికీ అవగాహన కల్పిస్తూ అనేక సదస్సులు పెట్టారు. అందులో రాష్ట్రానికి సంబంధించిన పోలీసు ఉన్నతాధికారుల దగ్గర నుండి కానిస్టేబుల్స్ వరకు ఈ కార్యక్రమాలలో పాలుపంచుకుని దానిపై అవగాహన పెంచుకున్నారు. మనకు గతంలో ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా సైబర్ నేరాలకు పాల్పడిన 2300 మంది మీద cyber bullshits ఓపెన్ చేశారు. ఎందుకంటే వీళ్లంతా మహిళలపై అసభ్యకరమైన పోస్టులు, ఫొటోలు మార్ఫింగ్ చేసి పెట్టడం చేస్తుండేవారు.

ఉ.9.30

ఎవరైతే అలాంటి నేరాలకు పాల్పడుతున్నారో వాళ్లందరి మీదా సైబర్ బుల్‌షిట్స్ పెట్టడం ద్వారా ఫేస్‌బుక్‌లో, ట్విట్టర్‌లో, వాట్సప్ గ్రూపుల్లో, మహిళల మీద పెట్టే పోస్టులు కొంత వరకు నియంత్రించగలిగామని చెప్పడానికి గర్వపడుతున్నాము. అంతేకాకుండా బుల్‌షీట్లు ఓపెన్ చేసిన వాళ్లెవరైతే ఉన్నారో, వాళ్లు ఏమైనా ఇలాంటి చర్యలు చేస్తున్నారా అని వాళ్లను నిరంతరం ట్రాక్ చేస్తున్నాం. తద్వారా వాళ్లు అలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోకుండా కంట్రోల్ చేయడానికి అవకాశం దొరుకుతున్నది. అంతేకాకుండా 2134 మంది సెక్స్యువల్ అఫెండర్స్ మీద షీట్స్ ఓపెన్ చేశాం. 2,17,467 మంది సెక్స్యువల్ అఫెండర్స్‌ను గుర్తించాం. దీనివలన ఏమి జరుగుతుందంటే, ఎక్కడైనా మహిళల మీద నేరాలు జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఏ వ్యక్తులు నేరం చేశారనేది ఐడెంటిఫై చేయడానికి చాలా సులభతరమవుతుంది. నేరస్తులను గుర్తించడానికి కూడా మనకు ఈ వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. గతంలో, ఎవరు ఈ చర్యలకు పాల్పడ్డారని గుర్తించడానికే చాలా సమయం పట్టేది. కానీ ఇప్పుడు ఏదైనా ఇన్సిడెంట్ జరిగినప్పుడు ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఎవరు ఇలాంటి నేరాలకు పాల్పడే వ్యక్తులు ఉన్నారని గుర్తించడానికి ఈ డేటా మనకు చాలా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా vulnerable places ను కూడా గుర్తించాం. అంటే కొన్ని ప్రాంతాల్లో రాత్రి 10 గం.ల తరువాత వెళితే అక్కడ నేరాలు జరిగే అవకాశం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం 6 గం.లకు వెళ్లినా మహిళలు ఇబ్బందిపడే పరిస్థితులు ఉంటాయి. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న vulnerable places అన్నీ గుర్తించి ఆ సమయాల్లో వెళ్లొద్దని మహిళలను అటువైపు హెచ్చరిస్తున్నాం. అంతేకాకుండా ప్రతీ పోలీసు స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశాం. మహిళలు పోలీసు స్టేషన్‌కి వెళ్లినప్పుడు వాళ్లకు కావలసిన పూర్తి సహాయ, సహకారాల్ని అందించడానికి అక్కడ మహిళా హెల్ప్ డెస్కులు చాలా ఉపయోగపడుతుంటాయి. ఎవరైతే బాధిత మహిళలు ఉన్నారో వాళ్లకు పరిహారం కూడా వెంటనే వచ్చేలా హెల్ప్‌డెస్కుల ద్వారా సహాయ సహకారాలు అందుతాయి. మన ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ

కేసుల్లో ఇప్పటి వరకూ రూ.84కోట్లు పరిహారం ఇచ్చింది. అందులో మహిళా నేరాలను సమర్థవంతంగా అరికట్టడానికి, సత్వరమే న్యాయం చేయడానికి కావలసిన అత్యాధునిక టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఇన్వెస్టిగేషన్ ట్రాకర్ ద్వారా వంద కేసులు దొరికితే, అందులో 93.80శాతం కేసుల్లో కేవలం 60 రోజుల్లోనే ఛార్జ్‌షీట్ వేయడం జరిగింది. ఈ ఛార్జ్‌షీట్ వేసే విధానంలో మన రాష్ట్రం భారతదేశంలోనే నం.1గా నిలబడింది. ఎందుకంటే నేషనల్ యావరేజి చూస్తే కేవలం 40 శాతం ఛార్జ్‌షీట్లు 60 రోజుల్లో ఫైల్ అయ్యాయి. కానీ మన రాష్ట్రం 93.80 శాతంతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవగలిగింది. అంతేకాకుండా కేసుల్లో పురోగతి సాధించడానికి మనం డిఎన్ఎ టెస్టు రిపోర్టులు రావాలంటే గతంలో సంవత్సర కాలం పట్టేది. కేవలం 48 గంటల్లోనే డిఎన్ఏ టెస్టు రిపోర్టు వచ్చే విధంగా వ్యవస్థని బలోపేతం చేసుకుని, మూడు డిఎన్ఏ టెస్టు సెంటర్లను కూడా నెలకొల్పాం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఎక్కడా నిధుల సమస్య లేకుండా పూర్తి స్థాయిలో వరల్డ్‌క్లాస్ ఎక్విప్‌మెంటు సమకూర్చుకున్నాం. 18 క్రైమ్ సీన్ మేనేజిమెంటు వెహికిల్స్‌ని 18 దిశ పోలీసు స్టేషన్లలో అందుబాటులోకి తీసుకొచ్చాం. ఆ వెహికిల్స్ క్రైమ్ సీన్‌కు వెళ్లినప్పుడు అందులో ఆడియో, వీడియో ఎక్విప్‌మెంటు అందుబాటులో ఉండటం వలన ఆ కేసు వెంటనే దర్యాప్తు చేయడానికి కావలసినవన్నీ సమకూరుతున్నాయి. ఈ వెహికిల్స్ పనితీరును స్వయంగా ప్రధానమంత్రి గారే డిజిపి, ఐజీల సదస్సులో మెచ్చుకోవడమే కాకుండా ఇలాంటి వెహికిల్స్ భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో పెట్టమని ఆదేశాలిచ్చాం. అదీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సాధించిన ప్రగతి అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాం. ఎఫ్ఎస్ఎల్ ల్యాబుల్లో ఉన్న నిపుణుల కొరతను అధిగమిస్తూ ఖాళీలు ఉన్న ప్రతీ పోస్టుని ఫిలప్ చేశాం. 2019 నుంచి ఇప్పటి వరకూ 36,000 కేసుల్లో మనం సిసి కెమేరాల నుండి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా సదుపాయాలు వినియోగించుకుని కేసులన్నీ సాల్వ్ చేసుకున్నాము.

ప్రాసిక్యూషన్ విషయానికొస్తే ఇదివరకు డెసిగ్నేటెడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఉండేవారు. దాని నుండి మనం డెడికేటెడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్థాయికి పెంచుకున్నాం. ప్రత్యేకంగా డెడికేటెడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లున్నారో ఆ కేసుల మీద త్వరితగతిన విచారణ చేయడం వలన నిందితులకు శిక్షలు పడుతున్నాయి. అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ చేయడం, outright emergency services to crime prevention, అక్కడి నుంచి ఫ్రీ రిజిస్ట్రేషన్, ఇన్వెస్టిగేషన్, డిటెక్షన్ మరలా ప్రాసిక్యూషన్, కన్‌విక్షన్ ఇవన్నీ ఒకదాని తరువాత ఒకటి వెంటనే చేయడానికి అవకాశాలు కల్పించడం వలన నేరస్తులకు అతి తక్కువ కాలంలో శిక్షలు పడే విధంగా మనం చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా సైబర్‌మిత్ర అనే కార్యక్రమం పెట్టాం. దానిద్వారా మనకు 3628 పిటీషన్లు వస్తే, అందులో 449 FIRs కూడా రిజిస్టర్ చేశాం. స్పందన కార్యక్రమంలో కూడా అత్యధిక శాతం మహిళలకు సంబంధించిన ఫిర్యాదులే వస్తుంటాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 75,000 ఫిర్యాదులు స్పందన కార్యక్రమం ద్వారా అందాయి.

దిశ యాప్‌ని 89,10,000 మంది డౌన్‌లోడ్ చేసుకుంటే అందులో ఎస్ఒఎస్ యాప్ ద్వారా 4,39,542 మంది ఫిర్యాదులు ఇచ్చారు. అందులో 6840 కేసుల్లో చర్యలు తీసుకోదగిన కేసులున్నాయి.

అందులో 863 FIRs రిజిస్టర్ చేశాం. దిశ ఇంపాక్ట్ ఏ విధంగా ఉందనేది మనం ఒకసారి చూస్తే జీరో ఎఫ్ఐఆర్ ద్వారా 621 కేసులు నమోదు చేయడమే కాకుండా, 98 రేప్ కేసులు, 1061 సెక్సువల్ అఫెన్సెస్‌లో 7 రోజుల్లోనే ఛార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. దర్యాప్తు దినాలను చూస్తే గతంలో యావరేజిగా 180 రోజులు పట్టేదా ఇప్పుడు మనం 55 రోజుల్లోనే పూర్తి చేస్తున్నాం. గతంలో రేప్ అండ్ మర్డర్ కేసుల్లో యావరేజిగా 318 రోజులు ఛార్జిషీటు వేయడానికి పట్టే సమయాన్ని మనం కేవలం 48 రోజులకే తగ్గించుకున్నాం. గ్యాంగ్‌రేప్ కేసుల్లో గతంలో ఛార్జిషీటు ఫైల్ చేసేందుకు 258 రోజులు పట్టేది. ఇప్పుడు 40 రోజుల్లోనే చేస్తున్నాం. గతంలో పోక్సో కేసుల్లో 175 రోజులు పట్టేది. ఇప్పుడు 41 రోజుల్లోనే చేసుకోగలుగుతున్నాం.

ఈ మధ్య గుంటూరులో జరిగిన రమ్య ఘటనని పరిశీలించడానికి నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ వచ్చి జరిగిన ఇన్వెస్టిగేషన్, ఛార్జిషీట్లు, బాధితురాలికి చేసిన సత్వర న్యాయం ఇవన్నీ పరిశీలించి ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకి నూటికి 200 శాతం న్యాయం జరిగిందని ఆ కేసుల్లో వాళ్లు ప్రశంసించారు.

ఉమెన్ పార్లమెంటు సభ్యులు వైజాగ్‌లో పర్యటించినప్పుడు దిశ గురించి, దిశ స్టేషన్ల గురించి, వాళ్లు తెలుసుకుని సత్వరమే ఈ యాక్టు అమలు జరగడానికి వాళ్ల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడమే కాకుండా దేశంలో మహిళా భద్రత కోసం ఇలాంటి ఒక చట్టం చాలా అవసరమని వాళ్లు అన్నారు. 34,037 మంది బాల కార్మికులని మనం ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రక్షించాం. వాళ్లు ఆ కార్యక్రమాన్ని కూడా ఎంతో ప్రశంసించారు. దిశ యాప్, దిశ వెహికిల్స్‌కు సంబంధించి జాతీయ స్థాయిలో మన పోలీసు శాఖకి 17 అవార్డులు వచ్చాయి. ఇది పోలీసు శాఖకే గర్వకారణం. ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా గారు తిరుపతిలో జరిగిన సదస్సులో చెప్పారు.

ఉ.9.40

మన రాష్ట్రం మహిళా భద్రత కోసం తీసుకున్న చర్యల విషయంలో వారు కూడా ప్రశంసించారు. అంతే కాకుండా 2020-21 సంవత్సరానికిగాను స్మార్ట్ పోలీసింగ్ విధానానికి, ఇండియన్ పోలీస్ ఫౌండేషన్‌లో భారతదేశంలోనే ఏపీ నంబర్-1 అని తెలియజేయడం చాలా సంతోషదాయకం. వీటన్నిటితో బాటు సమాజంలో మహిళలను చూసే దృక్పథంలో కూడా చాలా మార్పు రావాలి. ఎందుకంటే, ఎవరైనా పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా కడుపులో నొప్పంటే, స్కూల్ మానుకోవడానికి సాకులు చెబుతున్నారనుకుంటారు తప్ప నిజంగా ఆ పిల్లలకు ఏమైనా బాగాలేదేమో ఆసుపత్రికి తీసుకువెళదామని తల్లిదండ్రులు ఆలోచించరు. అంతే కాకుండా ఏ ఆడపిల్ల అయినా తల్లిదండ్రులకు వచ్చి నన్ను ఫలానా వాళ్లు ఏడిపిస్తున్నారు, బాధపెడుతున్నారు అన్నప్పుడు అందులో నీ పాత్ర ఏమిటి అని అడిగే తల్లిదండ్రులు ఎక్కువగా ఉంటారు. నువ్వేమి చేస్తే వాళ్లు నీ వెంట పడుతున్నారని అనేవాళ్లు. ఇలాంటి దృక్పథం మారాలి. అప్పుడే సరైన న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను. ఈ దిశ యాప్‌ను కేవలం మహిళలే డౌన్‌లోడ్ చేసుకోవాలని లేదు, పురుషులు కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఎందుకంటే ఒక అమ్మాయి, అబ్బాయి కలిసి వెళుతున్నప్పుడు ఒక నలుగురైదుగురు వచ్చి ఆ అమ్మాయి మీద అఘాయిత్యం చేస్తే ఆ ఒక్క అబ్బాయి రక్షించలేడు కాబట్టి దిశ యాప్ సహాయం తీసుకుంటే అలాంటి సంఘటనలు జరగకుండా అడ్డుకోవడానికి ఆస్కారం ఉంటుంది. దిశ యాప్ కేవలం మహిళలకే అనుకొంటున్నారు, పురుషులు కూడా డౌన్‌లోడ్ చేసుకుంటే అవసరమైనప్పుడు ఉపయోగపడుతుంది. అంతే కాకుండా దిశ యాప్‌తో అనేక మంది అనేక రకాలుగా సేవలను పొందినవారు ఉన్నారు. మహిళా రక్షణ అన్నది మా నినాదం కాదు అది మా విధానం మరియు మా ముఖ్యమంత్రి గారి లక్ష్యం. అందుకే తక్కువ కాలంలోనే ఇన్ని రకాల చర్యలను మహిళా భద్రత కోసం మేము తీసుకోవడమే కాకుండా, ఇలాంటి భద్రతా ఏర్పాట్లు ప్రక్క రాష్ట్రాల్లో ఉన్న మహిళలకు కూడా ఉండాలని ఆలోచన చేసే ఒక గొప్ప విధానాన్ని తీసుకొచ్చారు.

అలాగే గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారికి అవగాహన కల్పించాలని, అక్కడ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని గౌరవ సభ్యులు కోరారు. గతంతో పోల్చుకుంటే ఇదివరకు అక్కడికి వెళ్లలేని ప్రదేశాలకు కూడా ఈరోజు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం, మహిళా పోలీసులను, వాలెంటీర్స్‌ని నియమించడం, వాళ్లందరికీ అవగాహనను కల్పించి, అన్ని కార్యక్రమాలను నిరంతరం చేస్తున్నాము. ఇప్పుడే ఒక మొక్కను నాటి నీరు పోయడం మొదలు పెట్టాము. అది ఎదిగి వాటి ఫలాలు రావడానికి కచ్చితంగా కొంత సమయం పట్టినప్పటికీ, రాబోయే రోజుల్లో మహిళా రక్షణ అన్నది మనం చర్చించదగిన అంశమే కాకుండా, పూర్తి స్థాయిలో సమూలంగా మార్పులు వస్తాయని దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తాయని, మన రాష్ట్ర మహిళలకు ఒక భద్రత, భరోసా ఏర్పడుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

జగనన్న విద్యా దీవెన పథకం

ప్రశ్న నెం.1390 (8) సర్వశ్రీ / శ్రీమతి జోగి రమేష్, మేరుగు నాగార్జున, కాకాని గోవర్ధనరెడ్డి, కొత్తగుళ్లి భాగ్యలక్ష్మి, కైలే అనీల్ కుమార్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) జగనన్న విద్యాదీవెన పథకం క్రింద లబ్ధిపొందిన విద్యార్థుల సంఖ్య ఎంత?

ఆ) ఈ పథకం క్రింద ఖర్చు చేసిన నగదు పరిమాణం ఎంత?

ఇ) ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద 2019, ఏప్రిల్ నాటికి గత ప్రభుత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న నగదు పరిమాణం యొక్క పూర్తి వివరాలను తెలియజేయండి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీ పినిపె విశ్వరూపు)

అ) జగనన్న విద్యాదీవెన పథకం క్రింద ప్రస్తుత ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో 2019–20 విద్యా సంవత్సరానికి విడుదల చేయబడిన విద్యార్థుల సంఖ్య – 10,11,365 మంది. 2020–21 విద్యా సంవత్సరానికి విడుదల చేసిన విద్యార్థుల సంఖ్య – 10,96,844 మంది. అలాగే గత ప్రభుత్వం 2017–18 విద్యా సంవత్సరానికి 1,56,711 మంది విద్యార్థులకు, 2018–19 విద్యా సంవత్సరానికి 16,10,806 మంది విద్యార్థులకు, మొత్తం 16,73,628 మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించకుండా వదిలేస్తే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డిగారు ఆ 16,73,628 మంది విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంటు చేశారు. మొత్తం కలుపుకుంటే 37,85,837 మంది విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఫీజు రీయింబర్స్ చేసి విద్యార్థులకు లబ్ధిని చేకూర్చారు.

ఆ) గత ప్రభుత్వం మిగిల్చిన బకాయిల నిమిత్తం విడుదల చేసిన మొత్తం – రూ.1,777.49 కోట్లు.

2019–20 విద్యా సంవత్సరానికి విడుదల చేసిన మొత్తం – రూ.2,430.76 కోట్లు

2020–21 విద్యా సంవత్సరానికి విడుదల చేసిన మొత్తం – రూ.1,364.30 కోట్లు

మొత్తం –రూ.5,572.55 కోట్లు

ఇ) 2019, ఏప్రిల్ నాటికి గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద రూ.1,777.49 కోట్ల మొత్తాన్ని పెండింగులో ఉంచింది.

డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA) (వేమూరు): అధ్యక్షా గతంలో పేద పిల్లలు చదువుకునేటప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి హైయర్ ఎడ్యుకేషన్ వరకు, స్కూల్స్‌లో తక్కువ ఫీజైనా కాలేజీల్లో, యూనివర్శిటీల్లో ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉండేవాళ్లు. కరెక్టుగా ఎగ్జామినేషన్ టైమ్ వచ్చేసరికి మీరు ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామనే పరిస్థితి ఉండేది. చాలా మంది పేద విద్యార్థులు ఎగ్జామినేషన్ ఫీజు కట్టలేక ఎగ్జామ్ రాయని వాళ్లు ఉండేవాళ్లు. ఒకవేళ అప్పోసప్పో చేసి ఎగ్జామినేషన్ ఫీజు కట్టినా వాళ్లు విసిగించడం వలన విద్యార్థులు మానసిక వేదనకి గురై సరిగా ఎగ్జామినేషన్ రాయలేని పరిస్థితి. నిజంగా అటువంటి పరిస్థితులను మేము చూశాము. మేము చదువుకునే రోజుల్లో డిగ్రీ కాలేజీలో ఫీజు కట్టలేక ఎగ్జామినేషన్‌కి వెళ్లని పరిస్థితిని చూశాను. పేద విద్యార్థులకు వాళ్ల కుటుంబాల నుంచి డబ్బులు అందవు, వాళ్ల పరిస్థితి బాగుండదనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. చదువుకునే పిల్లలకు ఎక్కడా అన్–ఈజీనెస్ లేకుండా ఆ కుటుంబంలో బాధ్యత కలిగిన ఆ తల్లి అకౌంటులో డబ్బులు వేయడమనేది ఇదొక చరిత్ర. ఎందుకంటే యూనివర్శిటీల్లో చదువుకునే విద్యార్థులు పీజీ అయిపోయిన తర్వాత పీ.హెచ్.డీ, ఎం.ఫిల్ చేసేటప్పుడు ఈ ఫీజు ఆవశ్యకత తెలుస్తుంది. చిన్న పిల్లల దగ్గర నుంచి ఫీజు వాళ్లు కట్టే అవసరం లేకుండా వాళ్ల కుటుంబాలకు ఒక భరోసాను ఇస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. దీని వలన అనేక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువు విషయంలో ఎక్కడా అన్–ఈజీనెస్ లేకుండా ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

వారి ఫీజులను ప్రభుత్వం చెల్లించడం మాత్రమే కాకుండా తద్వారా వారి పర్సనాలిటీ డెవలప్‌మెంటుకు కూడా ఇది దోహదపడుతుంది. ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో పేదల భవిష్యత్తుకు, భావితరాల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు చదువుకు ప్రయారిటీనిచ్చి ఫీజులను కట్టడం ద్వారా పేద విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగా ఉపయోగపడుతున్నారో మనం అర్థం చేసుకోవాలి. ఈ రోజు రాష్ట్రంలో పేద పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేకంగా స్కూల్స్‌ని ఏర్పాటు చేసిన పరిస్థితి గానీ లేక ఇంగ్లీష్ విద్యను తీసుకురావడానికి ఉపయోగపడే పరిస్థితి గానీ, సామాజికంగా వారి అప్‌లిఫ్ట్‌మెంటుకు ఉపయోగపడే అంశాలను తీసుకొని పరిపాలన చేస్తున్న క్రమం. అందుకనే దళిత గిరిజ బహుజనులకు ఇదొక అదృష్టంగా భావిస్తున్నాము. రాబోయే రోజుల్లో పేద పిల్లలు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆస్కారం ఉంటుంది. వాళ్ల కుటుంబాలు బాగుండటానికి, భావితరాల భవిష్యత్తు బాగుండటానికి ఇది ఉపయోగపడుతుందనే ఒక మంచి ఆలోచన చేస్తున్న ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కొనియాడాల్సిన పరిస్థితి ఉంది. తప్పకుండా దళితుల అభ్యున్నతికి ఇది చాలా ఉపయోగపడుతుందనే ఒక ప్రగాఢమైన విశ్వాసంతో మేము ముందుకెళుతున్నాము. ధన్యవాదాలు.

ఉ.9.50

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి): అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ, ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం మిగిల్చిన రూ.1777.49కోట్ల బకాయిలతో కలిపి మొత్తం రూ.5572.55కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి విడుదల చేసినట్లు చెప్పారు. ఒక మంచి ఉద్దేశంతో, ఒక మహోన్నతమైన ఆశయంతో మహా నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పేదరికం అనేది పిల్లల ఉన్నతవిద్యకు అవరోధం కాకూడదని ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలన్నీ ఈ పథకాన్ని నీరుగార్చారు. దానివల్ల ఎంతోమంది పేద విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపివేశారు. ఆనాడు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డిగారు పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం ఎన్ని ధర్నాలు, పోరాటాలు చేసినా కనీసం అప్పటి ప్రభుత్వంలో ఎటువంటి చలనం కనిపించలేదు. ఫీజు రీయింబర్స్‌మెంటుపై ఎన్నికల మేనిఫెస్టోలో ఒక స్పష్టమైన హామీనిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంపూర్ణంగా, సమర్థవంతంగా, సమగ్రంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తోన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జగనన్న విద్యాదీవెన పథకం సమర్థవంతంగా అమలు చేయడం వల్ల కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య చాలా పెరిగింది. దానివల్ల ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం లభించింది. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పెంచిన ఫీజులను రీయింబర్స్ చేయకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే

ఆపేసిన సందర్భాల గురించి విన్నాము. ఆనాడు చదువును మధ్యలోనే ఆపేసిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలల చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పరిస్థితిని గాడిలో పెట్టి దాదాపు రూ.5572.55కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం విడుదల చేసింది. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారు పేద విద్యార్థుల భవిష్యత్తు కంటే తన స్వార్థ రాజకీయాల కోసం, ఓట్ల కోసం అనేక ఇతర కార్యక్రమాల కోసం నిధులను ఖర్చు చేసి విద్యారంగాన్ని సరిగా పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం ఎన్ని నిధులను విడుదల చేశారో, ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయో, ఎంతమంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి జరిగిందో, గతంలో ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంలో స్లాబు విధించిన మాట వాస్తవమేనా అనే విషయాలను, ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులున్నాయా, ఒకవేళ ఉంటే ఆ ఫిర్యాదులను ప్రభుత్వం పరిష్కరించడం జరిగిందా అనే విషయాలపై స్పష్టత ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి (SRI RAMIREDDY PRATAP KUMAR REDDY)(కావలి): అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు విద్యా రంగానికి ఎంతగా ప్రాధాన్యతనిస్తున్నారో మనం చూస్తునే ఉన్నాము. గతంలో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే మంచి ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల అనేక పేద, మధ్య తరగతి కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయి. అదే విధంగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పేద కుటుంబాల్లో ఉన్న విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకురావాలని అనేక రకాల కార్యక్రమాలను అమలు చేయడం కూడా మనమంతా చూస్తూనే ఉన్నాము. ఆనాడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం మాత్రమే కాకుండా, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు నేడు విద్యా దీవెన, వసతి దీవెన, నాడు–నేడు, అమ్మ ఒడి వంటి అనేక పథకాలను విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టి లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా రూ.15వేల చొప్పున పేద విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు చాలా సంతోషంగా చదువుకుంటున్నారు.

అధ్యక్షా, గతంలో తెలుగుదేశం లేదా కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంలో సంవత్సరానికి రూ.30వేలు లేదా రూ.35వేలు మాత్రమే చెల్లించాలని ఒక పరిమితిని విధించేవారు. కానీ, నేడు పేద విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో చదివినా ఆ మొత్తం ఫీజును ప్రభుత్వమే భరిస్తుందని జగనన్న అండగా ఉండి వారు చదువుకోవడానికి ఏ విధంగా సాయం చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాము. హాస్టల్ ఫీజు కట్టలేని వారికోసం విద్యా దీవెన పథకం ద్వారా 10.97 లక్షలమంది పేద విద్యార్థులకు లబ్ధిని చేకూర్చుతున్నారు. అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పది. ఒక కుటుంబంలో ఒక విద్యార్థి చదువుకుంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. వారి గ్రామం అభివృద్ధి చెందడానికి కూడా వారు సహాయపడతారు. కాబట్టి అటువంటి ఒక గొప్ప కార్య

క్రమాన్ని విద్యారంగంలో అమలు చేయడం జగనన్న గారి గొప్పతనానికి నిదర్శనమని మేమంతా భావిస్తున్నాము.

అధ్యక్షా, రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలందరికీ ఒక సోదరుడిగా, విద్యార్థులకు ఒక మామగా రాష్ట్రంలోని విద్యార్థుల చదువుకు సహాయపడుతున్న జగనన్నను చూసి అందరూ చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. దేశంలో ఎక్కడా గతంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ రోజు మనమంతా గొప్పగా చెప్పుకునే విధంగా నాడు–నేడు పథకాన్ని ప్రవేశపెట్టి అన్ని గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు తరగతి గదులు, బ్లాక్ బోర్డులు, ఆట స్థలాలు, ప్రహరీ గోడలు, బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, రంగులు, విద్యార్థులకోసం పుస్తకాలు, షూలు, బెల్ట్‌లు, డ్రెస్‌లు మొదలైనవన్నీ ఇస్తూ జగనన్న నేడు ఏవిధంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నారో మనమంతా చూస్తూనే ఉన్నాము. దానివల్ల పిల్లల్లో చదువుకోవాలనే ఉత్సాహం, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలనే ఆసక్తి వచ్చింది. నేడు ప్రభుత్వ పాఠాశాలల్లో ప్రవేశాలు లేవనే బోర్డు పెట్టే పరిస్థితి కూడా వచ్చిందంటే జగనన్న ప్రవేశపెట్టిన నాడు–నేడు కార్యక్రమం, విద్యా దీవెన కార్యక్రమాల వల్లనే అనే విషయాన్ని మనం గర్వంగా చెప్పుకోవచ్చు. నేడు ఏ గ్రామానికి వెళ్లి చూసినా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో కూడా మన జగనన్న అమలుచేస్తోన్న నాడు–నేడు, విద్యా దీవెన వంటి కార్యక్రమాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆలోచింపజేసే స్థాయిలో మన జగనన్న అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు ఉంటున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులను కూడా ఇటీవల కంట్రోల్ చేయడం మనమంతా చూశాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా వారి రాష్ట్రంలో ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ఇతర రాష్ట్రాల్లో ఉన్న తల్లిదండ్రులు కూడా అక్కడున్న ప్రభుత్వాలను ప్రశ్నించే స్థాయిలో జగనన్న తీసుకునే నిర్ణయాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ.10.00

ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యకు సంబంధించి ప్రతి ఒక్క విద్యార్థికి లబ్ధి చేకూర్చడం వల్ల ఈ రోజు విద్యార్థులు చదువుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు కూడా బాగా ఉన్నత స్థానానికి వెళ్తాయి. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈరోజు చాలా సంతోషపడుతున్నారు. ప్రతిరోజు తప్పకుండా మేము గ్రామాల్లో ప్రజలను కలుస్తుంటాము. వాళ్లంతా ఒకటే చెబుతున్నారు. మా జగనన్న చేస్తున్న ఇటువంటి మంచి కార్యక్రమాలకు మేము ఎప్పుడూ అండగా ఉంటాము. ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి, ఆయన ఉన్నంతకాలం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని అక్కచెల్లెమ్మలు చెబుతుంటే మాకు కూడా సంతోషంగా ఉంది. జగనన్న చేస్తున్న కార్యక్రమాల వల్ల విద్యార్థులకు మంచి జరగాలని మేమంతా

కోరుకుంటున్నాము. ఈ రోజు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. థాంక్యూ.

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO) (పాయకరావుపేట)ః ఈ విద్యా దీవెన మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకమైన నమస్కారాలు సర్. ముఖ్యంగా విద్య అనేది మూడవ కన్ను అని మన పెద్దలు ఎప్పటి నుంచో చెప్పడం విన్నాం. భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్య అనేది పేదవాడికి సుదూర స్వప్నంగా ఉండేది. పేద వర్గాల్లో విద్యను అభ్యసించేవాళ్ల సంఖ్య మహా అయితే మూడు నుంచి నాలుగు శాతం కూడా ఉండేది కాదు. మరీ ముఖ్యంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో విద్యను, వైద్యాన్ని కార్పొరేట్ వర్గాలకు సొంతం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది. ఈరోజు నేను ఒక పేద విద్యార్థిగా, ఒక పేద వర్గానికి చెందిన వ్యక్తిగా పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఎల్ఎల్బి, ఐఏఎస్ ఇంటర్వ్యూ వరకు, గ్రూప్ వన్ సర్వీసులో జాయిన్ అయ్యానూ అంటే దానికి ఎన్ని కష్ట నష్టాలు, బాధలు పడ్డానన్న విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రోజున జగన్మోహన్‌రెడ్డిగారు గౌరవ ముఖ్యమంత్రిగా కాకుండా, సంఘ సంస్కర్తగా, రాజనీతిజ్ఞుడిగా, రాజకీయ వైతాళికుడిగా.. ఎందుకంటే ఈ పేద వర్గాల గురించి, పేద వర్గాల్లో పుట్టకపోయినా మన ముఖ్యమంత్రిగారు ఈ పేదల కష్టాలు తెలుసుకుని వారికి ఎన్నో పథకాలు ఇస్తూ, అందులో ముఖ్యంగా ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కొరకు విద్యకు సుమారు రూ.30,000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అది విద్యా దీవెన కావచ్చు, విద్యా వసతి కావచ్చు లేదా విద్యా కానుక కావచ్చు. మరోపక్క నాడు–నేడు కింద ఈరోజు మన ప్రభుత్వ పాఠశాలలను చూస్తుంటే, ప్రైవేటు విద్యా సంస్థలు అతి తొందర్లోనే, ఆల్‌రెడీ మూసేస్తున్నారు. ఏమాత్రం కూడా ప్రైవేటు విద్యా సంస్థలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న మొత్తం విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. అందులోనూ ముఖ్యంగా ముఖ్యమంత్రిగారికి ఇంగ్లీషు మీడియం పెట్టాలనే ఆలోచన రావడం భారతదేశంలో ఏ ముఖ్యమంత్రికి గాని, ఏ నాయకుడికి గాని వచ్చి ఉండదు. దానికి కారణం ఏమంటే ముఖ్యమంత్రిగారు ఏ విషయం తీసుకున్నా ఏదో సందట్లో సడేమియాలా కాకుండా, ఏ రకమైన అవకాశం లేకపోయినా ప్రతిపక్షం కోర్టుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులుపెడుతున్నా ఈ రోజున ఈ కార్యక్రమాలన్నీ అమలు చేస్తున్నారు.

మరీ ముఖ్యంగా విద్యా దీవెన కొరకు సుమారు రూ.5,500కోట్లు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. నేను ఒకటే కోరుతున్నాను. ఎందుకంటే గ్రామాల్లో చిన్న పిల్లలు, టీనేజ్‌లో ఉన్నవాళ్లు, ఇంకా చాలామంది విద్యను అభ్యసించకుండా ఉన్నారు. వారందరికీ కనీసం ఒకపక్క ఫార్మల్ ఎడ్యుకేషన్, మరో పక్క ఇన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ కూడా మనం ప్రవేశపెట్టి, వారు కూడా విద్యను అభ్యసించినట్లయితే ఆ విద్య ద్వారా ముఖ్యంగా వారికి విషయ పరిజ్ఞానం వస్తుంది. తద్వారా అనేక రకాలైన ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాలు, సమాజంలో ఒక మనిషిగా బ్రతికే అవకాశం చాలా చక్కగా లభిస్తుందని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఈ రోజు ముఖ్యంగా నేను కోరేదేమంటే, నా నియోజకవర్గంలో చూసిన విషయం. విద్యా దీవెనలో ఇంకా కళాశాలల్లో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసే విధానం నా కళ్లతో నేను చూస్తున్నాను. ఏ ప్రైవేటు విద్యా సంస్థలు అయితే ఫీజులు వసూలు చేస్తున్నామో వాటి మీద కఠిన చర్యలు తీసుకునేందుకు కమిషన్లు వేశారు. అయినప్పటికీ ఈ రోజుకు కూడా ప్రైవేటు విద్యా సంస్థలు ఎక్కువ ఫీజులు వసూలు చేయటం, పేద విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడం చూస్తున్నాను. కాబట్టి మన గౌరవ మంత్రిగారికి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా విద్యలో మన ముఖ్యమంత్రిగారి ఆశయం మేరకు వంద శాతం విజయవంతం చేసినట్లయితే, రాబోవు కాలంలో పేదవర్గాలైన బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, అలాగే ఉన్నత సామాజికవర్గాల్లో ఉన్న పేద విద్యార్థులందరూ దానివల్ల అమోఘమైన లబ్ధి పొంది సమాజంలో ప్రతి ఒక్కరికీ ఒక గౌరవ స్థానం, చక్కటి అవకాశం లభిస్తుందని మీద్వారా గౌరవ మంత్రిగారికి, మిగతా గౌరవ పెద్దలందరికీ మనవి చేసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY) (రాయదుర్గం): నమస్కారం అధ్యక్షా. మన భారతదేశ చరిత్రను ఏవిధంగా అయితే స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానికి తరవాత అని లెక్కేస్తామో, విద్యా రంగంలో కూడా అలానే తీసుకుంటే, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ముందు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తరవాత అని చెబితే దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు గుర్తుకొస్తారు. మా ప్రాంతం అత్యంత మారుమూల ప్రాంతం. ఇప్పటికి కూడా అక్కడ చూస్తే ఎన్నోరకాలుగా వెనుకబడి ఉన్న పరిస్థితులు. అలాంటి దగ్గర పిల్లలను కొద్దిగా పెద్దవాడైతే చాలు, గొర్రెలను, పశువులను మేపడానికి పంపించేసేవాళ్లు. ఇంకా కొంతమంది హోటళ్లలో తాగిన గ్లాసులను కడిగేందుకు రకరకాల పనులకు పంపించేవాళ్లు. ఈ రోజు అక్కడ చూస్తే ప్రతి పిల్లాడిని రేయ్, గొర్రెలు మేపేది వద్దు పోరా మేము చూసుకుంటాం, నువ్వు స్కూల్‌కు పో, పశువులను మేపొద్దులే నువ్వు స్కూల్‌కు పో గ్లాసులు కడగొద్దులే నువ్వు స్కూల్‌కు పో అని అమ్మ ఒడి వచ్చిన తరవాత తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూల్‌కు పంపిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటోంది.

అమ్మ ఒడి వచ్చినప్పటి నుంచి పిల్లలందరూ పూర్తిగా స్కూల్‌కు వెళుతున్నారు. బాల కార్మికులను నిలువరించడానికి ఎన్ని చట్టాలున్నా ఏదో రకంగా తప్పించుకుని పిల్లలను పనికి పెట్టేవాళ్లు. కానీ ఈ రోజు ఆ చట్టంతో పని లేకుండా ఆ బాల కార్మిక వ్యవస్థ అనేది అమ్మ ఒడి వలన అందరూ కూడా స్కూల్స్‌కు పోయి చదువుకోవడం వల్ల బాల కార్మిక వ్యవస్థ దానంతట అదే నిర్మూలన అయిపోతుంది. బ్యాగులు, బూట్లు వేసుకుని విద్యార్థినీ విద్యార్థులు రోడ్డులో స్కూల్‌కు వెళుతూ ఉంటే ఎంతో సంతోషమనిపిస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వాళ్ల పిల్లలను చూసి మురిసిపోతున్నారు.

అధ్యక్షా, మా ప్రాంతంలో ఎక్కువగా అమ్మాయిలకు బాల్య వివాహాలు జరిగేవి. నేను కూడా ఆ స్కూల్లో పని చేశాను. 10వ తరగతి అయిపోయిన తరవాత అమ్మాయి టీసీ తీసుకోడానికి భర్తను

తీసుకొని వచ్చేది. ఎవరు అతను అంటే "తన భర్త" అని చెప్పేది. అంటే, తరవాత చదివించుకోలేక 10వ తరగతి అయిపోయిన వెంటనే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసేయాలని తల్లిదండ్రులు ఎదురు చూసేవాళ్లు. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన వచ్చిన తరవాత ఏ ఒక్కరూ తమ ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయాలని ఆలోచించడం లేదు. ప్రతి ఒక్కరికీ విద్యా దీవెన వస్తుంది కాబట్టి "చక్కగా చదువుకో తల్లీ" అని చెప్పి ఆ బాల్య వివాహాలన్నింటినీ వదిలేసి వాళ్లను కాలేజీలకు పంపిస్తున్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వల్ల రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని నడపడానికి విద్యావంతులైన పౌరులను తయారుచేయడానికి ఇవి ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ఈ విద్యా దీవెన పథకం ద్వారా రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని నడిపే సత్తా కలిగిన పౌరులను మనం తయారుచేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ.10.10

ఒక కుటుంబంలో కొడుకు, కూతురు ఉంటే, కొడుకును చదివించడం, కూతురిని చదివించక ఆపడం చాలాచోట్ల జరుగుతోంది. ఎందుకంటే ఫీజులు కట్టలేక అలా జరుగుతోంది. ఈనాడు ఆడపిల్లలు ఎలాంటి వివక్ష లేకుండా అందరూ కాలేజీలకు వెళ్లి చక్కగా చదువుకుంటున్నారు, ఉన్నత విద్యావంతులు అవుతున్నారు.

అమ్మ ఒడి పథకం మొదలుకొని జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. దానికితోడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు పెట్టారు. వాటిని గుర్తుచేసుకుంటే 2014–19 లో ఉన్న ప్రభుత్వంలో దోమలపై దండయాత్ర లాంటి పథకాలు పెట్టిన ఆనాటి ముఖ్యమంత్రి 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునేవాళ్లు ఇలాంటి పథకాలు ఒక్కటైనా పెట్టారా? ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ లాంటి సమాజానికి పనికివచ్చే ఒక్క పథకమైనా పెట్టలేదు. దేశంలో ఈనాడు జగన్మోహన్ రెడ్డి గారు పెను మార్పులు తీసుకురావడానికి సాధ్యమయ్యే పథకాలు పెట్టారు. విద్యా దీవెన పథకం ఒక వరమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పినిపె విశ్వరూప్ (SRI PINIPE VISWARUP): అధ్యక్షా, ఆర్థిక కారణాల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, ప్రతిఒక్కరూ చదువుకోవాలనే లక్ష్యంతో కీర్తిశేషులు డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం మనందరికీ తెలుసు. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టిన అనేక గొప్ప పథకాల్లో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం ఒక అద్భుత పథకం.

డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి ఆలోచన విధానంతో, ఆయన ఆశయ సాధన కోసం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో తపిస్తూ ఉన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ అన్నారు. అందులో భాగంగానే అమ్మ ఒడి జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన,

నాడు–నేడు పథకాలు ప్రవేశ పెట్టారు. ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని మన ముఖ్యమంత్రి అమలుచేస్తున్న విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద మరియు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి, నవరత్నాల అమలులో భాగంగా, రెండు కొత్త పథకాలు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెనలను రూపొందించింది. Post Matric Courses like ITI, Polytechnic, Degree మరియు ఆ పై కోర్సులలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, కాపు, మైనారిటీ మరియు విభిన్న కేటగిరీలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ రెండు పథకాలను 2019–20 నుంచి సక్రమంగా అమలుచేస్తున్నాం.

జగనన్న విద్యా దీవెన కింద ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ మరియు అంతకంటే ఎక్కువ స్థాయి కోర్సులు చదువుతున్న అర్హులైన విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించడం జరుగుతుంది. అర్హత కలిగిన విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాలోకి మొత్తం జమ చేయబడుతుంది.

విద్యార్థులకు అయ్యే వసతి, భోజనాల ఖర్చుల కొరకు జగనన్న విద్యా దీవెన పథకం ప్రారంభించడమైనది. అర్హత కలిగిన ప్రతి ఐటిఐ విద్యార్థికి సంవత్సరానికి రూ.10,000లు, ప్రతి పాలిటెక్నిక్ విద్యార్థికి సంవత్సరానికి రూ.15,000లు, డిగ్రీ మరియు అంతకంటే ఎక్కువ స్థాయి కోర్సులు చదివే విద్యార్థికి రూ.20,000లు ఈ పథకం కింద ఇస్తున్నాం. అర్హత కలిగిన విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాలోకి మొత్తం జమ చేయబడుతుంది.

రాష్ట్ర విశ్వవిద్యాలయాలు / బోర్డులకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ / ఎయిడెడ్ / ప్రైవేట్ కళాశాలల్లో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ మరియు పై స్థాయి కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులు, డే స్కాలర్ విద్యార్థులు, కళాశాల అటాచ్డ్ హాస్టల్స్ (సీఏహెచ్) మరియు డిపార్ట్‌మెంట్ అటాచ్డ్ హాస్టల్స్ (డీఏహెచ్)లో విద్యార్థులు, కనీసం 75 శాతం హాజరు ఉన్న వారు మాత్రమే ఈ పథకాలకు అర్హులు.

జగనన్న విద్యా దీవెన కింద మంజూరైన నిధుల గురించి ఒకసారి చూస్తే గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన 2017–18 మరియు 2018–19 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,777.49 కోట్లు ఉన్నాయి. అంటే ఎన్నికల ముందు రూ.1,777.49 కోట్లు చంద్రబాబు నాయుడు గారు పెండింగ్‌లో పెడితే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మొత్తం బకాయిలు రూ.1,777.49 కోట్లు చెల్లించిందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

2019–20 విద్యా సంవత్సరానికి 10,11,365 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తూ రూ.2,430.76 కోట్లు విడుదల చేయడమైనది. 2020–21 విద్యా సంవత్సరానికి మొదటి త్రైమాసిక ఫీజు ఏప్రిల్ 19, 2021, మొత్తం రూ.671.03 కోట్లు విడుదల చేయబడింది. దీని ద్వారా 10,87,998

మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. రెండవ త్రైమాసిక ఫీజు జూలై 29, 2021న మొత్తం రూ.693.27 కోట్లు విడుదల చేసి 10,96,844 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడమైనది. మూడవ త్రైమాసిక ఫీజు మొత్తాన్ని నవంబర్ 29, 2021న విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అదే విధంగా జగనన్న వసతి దీవెన కింద మొదటి విడతలో 10,89,302 మంది విద్యార్థుల భోజన మరియు హాస్టల్ వసతుల కొరకు రూ.1,048.93 కోట్లు ఏప్రిల్ 28, 2021న విడుదల చేయడమైనది.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లల్లో 2014–15 సంవత్సరానికి రూ.2,613.74 కోట్లు, 2015–16లో రూ.2,437.54 కోట్లు, 2016–17లో రూ.2,828.14 కోట్లు, 2017–18లో రూ.3,346.16 కోట్లు, 2018–19లో రూ.2,195.07 కోట్లు అంటే మొత్తంగా ఐదు సంవత్సరాల్లో రూ.13,420.65 కోట్లు విడుదల చేసింది. జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో మా ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో రూ.7,839.55 కోట్లు మంజూరు చేసింది. ఐదు సంవత్సరాల్లో వారి ప్రభుత్వం రూ.13,420.65 కోట్లు ఖర్చు పెడితే మా ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో రూ.7,839.55 కోట్లు ఖర్చు పెట్టింది.

ఆనాడు స్కాలర్‌షిప్ ఇవ్వాలంటే కనీస అర్హత కుటుంబ ఆదాయం లక్ష రూపాయలు ఉండాలి. మా ప్రభుత్వం వచ్చిన తరవాత దానిని రెండున్నర లక్షల రూపాయలకు పెంచింది. గతంలో స్కాలర్‌షిప్స్‌లను తగ్గించడానికి కుటుంబ ఆదాయం లక్ష రూపాయలు అర్హత పెట్టారు. మా ప్రభుత్వం దానికి సడలింపు ఇచ్చి రెండున్నర లక్షల రూపాయలు అర్హత ఇవ్వడం వల్ల ఎక్కువ మందికి లబ్ధి చేకూరే విధంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారన్న విషయాన్ని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

జగనన్న విద్యా దీవెన కింద రూ.5,572.55 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ.2,267 కోట్లు, మొత్తం రూ.7,839.55 కోట్లు రెండు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలో మా ప్రభుత్వం విడుదల చేసింది.

గత ప్రభుత్వం విద్యా దీవెన పథకం కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ స్లాబ్ విధించిన మాట వాస్తవమేనా అని గౌరవ సభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అడిగారు. గత ప్రభుత్వం బీసీ, ఈబీసీ, మైనారిటీలకు పాక్షికంగా ఫీజులు చెల్లించారు. ఉదాహరణకు ఒక ఇంజనీరింగ్ కాలేజీలో లక్ష రూపాయలు ఫీజు ఉంటే కేవలం రూ.35,000 మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేవారు. అంటే 35 శాతం తగ్గిస్తే జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరవాత రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఏ విధంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారో అలాగే ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పాత బకాయిలు రూ.1,777.49 కోట్లు కూడా ఈ ప్రభుత్వం విడుదల చేసిందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ స్కాలర్‌షిప్ పోర్టల్‌ను అత్యుత్తమ పోర్టల్‌గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి మిగతా రాష్ట్రాలకు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తున్న పోర్టల్ విధానాన్ని అమలుచేయాలని చెప్పారంటే ఈ ప్రభుత్వ హయాంలో Social Welfare Portal ఎంత అద్భుతంగా పనిచేస్తోందో గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.20

జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, నాడు–నేడు లాంటి మంచి పథకాల ప్రోత్సాహంతో ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులు ఐఐటీలలో సీటు సాధించారు. 43మంది విద్యార్థులకు ఐఐటీలోనూ, ఎన్ఐటీలోనూ సీట్లు వచ్చాయి. 39మంది విదార్థులు మెడిసిన్‌కి ఎంపిక అయ్యారు. దీని ద్వారా అనేక మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా అత్యుత్తమ స్థాయి విద్యను అభ్యసించి మంచి స్థాయికి వెళ్తున్నారనేందుకు ఇది ఒక ఉదాహరణ. ఈ విధంగా జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తూ వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः క్వశ్చన్ నెం.1366 (9) మినిస్టర్ ఫర్ బీసీ వెల్ఫేర్.

బీసీ ఉపప్రణాళిక నిధుల మళ్లింపు

ప్రశ్న నెం. 1366 (9)

సర్వశ్రీ/శ్రీమతి అశోక్ బెందాళం, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు కింజరాపు, పి.జి.వి.ఆర్.నాయుడు, ఆదిరెడ్డి భవాని, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాः

ఎ) రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారన్న విషయం వాస్తవమేనాः

బి) 2019 నుండి ఇప్పటివరకు బీసీ సంక్షేమం కోసం సంవత్సరం వారీగా కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి ः

సి) బీసీ సామాజిక వర్గాల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి) (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA (MINISTER FOR BACKWARD CLASSES) :

అ) లేదండీ

వరుస సంఖ్య	బీ.సీ ఉప ప్రణాళిక (రూ.లక్షలలో)		
	సంవత్సరం	కేటాయింపు	వ్యయం
1.	2019-20	15,06,164.00	16,82,535.00
2.	2020-21	25,33,130.00	26,45,690.00
3.	2021-22 (ఈతేదీ నాటికి)	28,23,765.00	18,94,946.00
	మొత్తం	**68,63,059.00**	**62,23,171.00**

ఆ) ప్రభుత్వం విద్యాపరంగా, సామాజికంగా మరియు ఆర్థికంగా బీసీల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమానికి కట్టుబడి ఉంది మరియు దిగువన ఉదాహరించిన విధముగా అనేక కార్యక్రమాలు చేపట్టింది.

1) విద్యా పథకాలు ఃజగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, వసతి గృహాలు, బీసీ నైవాసిక పాఠశాలలు, జగనన్న విద్యాకానుక మరియు జగనన్న అమ్మఒడి.

2) ఆర్థిక పథకాలు ఃజగనన్న ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ వాహనమిత్ర, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ పింఛను కానుక, జగనన్న తోడు, జగనన్న చేదోడు.

3) వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం పైన పేర్కొన్న పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది. 139 బీసీ సామాజిక వర్గాల సాధికారత మరియు అభ్యున్నతికి వీలు కల్పించడానికి 56 కొత్త కార్పోరేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఒక చారిత్రాత్మక చర్య తీసుకుంది. బీసీ సామాజిక వర్గాల సంక్షేమానికి కృషి చేసేందుకు వారికి అవకాశం కల్పిస్తూ కార్పోరేషన్లకు చైర్మన్లు మరియు డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది.

4) వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం చట్టాలు.
వెనుకబడిన తరగతుల సామాజిక ఆర్థి సంక్షేమం కోసం ప్రభుత్వం కొత్తగా దిగువ పేర్కొనబడిన మూడు చట్టాలను రూపొందించింది.

i. నెం.24వ చట్టం. బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీల రాజకీయ అభ్యున్నతి కోసం నామినేటేడ్ పోస్టులలో 50శాతం రిజర్వేషన్ కల్పించబడింది.

ii. నెం.25వ చట్టం. బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీల వారి ఆర్థికవృద్ధిని కట్టుదిట్టం చేయడానికి నామినేటేడ్ కాంట్రాక్ట్ పనులు మరియు నామినేటెడ్ సర్వీస్ కాంట్రాక్ట్‌లలో 50శాతం రిజర్వేషన్ కల్పించబడింది.

iii. నెం.19వ చట్టంః బీసీ సామాజిక వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు చట్టం ప్రకారం చట్టబద్ధమైన నిబంధనలను అమలు చేయడానికి ఏపీ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్‌ను శాశ్వత ప్రాతిపదికన స్థాపించడమయింది.

ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు బీసీల బంధువుగా, బలహీన వర్గాలకు చెందిన వారు ముఖ్యమంత్రి అయినా కూడా, బలహీన వర్గాల సంక్షేమం కోసం, ఇంత సూక్ష్మంగా ఆలోచించి ఉండరనేది వాస్తవం. దురదృష్టం ఏమిటంటే, ఈరోజు ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రశ్నను వేయడం జరిగింది. ప్రజాసామ్యంలో అధికార ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను నిరంతరం చర్చించాలి. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకుడు ఏ విధంగా ప్రజల దృష్టిని మరల్చుతూ, అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయిన తరవాత అసత్యమే అజెండాగా నిజ జీవితంలో బ్రతికేటువంటి వ్యక్తి. మొన్న జరిగిన సభలో ఆయన ప్రవర్తించిన తీరు చాలా దురదృష్టం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ः ప్లీజ్ కన్‌ఫైన్ టు ది సబ్జెక్ట్.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA ः ప్రతిపక్ష సభ్యులు ఎవరైతే ప్రశ్నించారో వారు సభకు రాలేదు కనుక వారికి ఈ సమాధానం పంపిస్తున్నాను.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN)(కళ్యాణదుర్గం): అధ్యక్షా, ఈరోజు బీసీల టాపిక్ వచ్చింది. ఈరోజు కురుమల కులదైవమైన కనకదాసు 527వ జయంతి. మన ముఖ్యమంత్రిగారి దయవల్ల ఆఫీషియల్‌గా రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. చాలా జిల్లాల్లో చాలా మంది కురుమ కులస్తులు ఉన్నారు. వారందరికీ ఆరాధ్యదైవం అయిన కనకదాసు జయంతిని మనం గత ప్రభుత్వంలో చూశాం. కేవలం బీసీలందర్నీ ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. ఈ రోజు కనకదాసు జయంతి ఆఫీషియల్ ప్రోగ్రామ్‌గా జరుపుకుంటున్నాం. దానికి యావత్తు కురుమ కులస్తుందరి తరఫున జగనన్నకి నిండు హృదయంతో ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

"కులకుల కులవెందు హొడెదాడదిరి నిమ్మ కులద నెలయనేనాదరు బల్లిరా బల్లిరా" అనే

ఒక సంకీర్తనతో కనకదాసులు శ్రీకృష్ణుడిని దర్శనం చేసుకున్నారు. కురుమ కులస్తులందరూ మగ్గాలు నేస్తుంటారు. ఈ వెనుకబడిన కులానికి జగనన్న వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా చాలా మంది లబ్ధి పొందారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కురుమ కులస్తులు 25వేల మంది నేతన్న నేస్తం ద్వారా లబ్ధి పొందారు. మా కల్యాణదుర్గంలో కురుమ కులస్తులందరికీ జగనన్న వైఎస్సార్ నేతన్న నేస్తం చాలా ఉపయోగపడింది. అందుకు ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రిగారికి మనఃపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై జగన్.

MR.SPEAKER: Now, let us take up the Government Bills.

GOVERNMENT BILL

1. THE ANDHRA PRADESH REGISTRATION OF HORTICULTURE NURSERIES (REGULATION) (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture, Co-operation, Marketing and Food Processing to move the motion for leave to introduce the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Bill, 2021.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION, MARKETING AND FOOD PROCESSING): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Bill, 2021".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Bill, 2021".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: Now, the House is adjourned for tea break.

(The House then adjourned at 10.30am)

మ.2.00

(తేనేటి విరామానంతరం సభ తిరిగి మ.2.04నిలకు ప్రారంభమయ్యింది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now the Minister for Agriculture will make a statement.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, రాష్ట్రంలో వరద పరిస్థితులపైన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వం తరఫున ప్రకటన చేస్తున్నాను.

- రాష్ట్రంలో తుపాను, వరదలు, భారీ వర్షాలు కారణంగా కొన్ని జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.
- నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో ఈ భారీ వర్షాలు, వరదలు బాగా నష్టపరిచాయి.

- ఈ బాధిత ప్రాంతాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించింది.
- గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతి రోజూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా నిమగ్నమయ్యింది. సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నాలు సాగుతున్నాయి.
- ఎన్ని వ్యయ ప్రయాసలైనా సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా నిమగ్నం కావాలని, అహర్నిశలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.
- ఈ వర్షాల కారణంగా ఇప్పటివరకు 34మంది మృతిచెందారు. మరో పదిమంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ తెలియాల్సి ఉంది. చనిపోయిన వారిలో ముగ్గురు రెస్క్యూ ఆపరేషన్స్‌లో నిమగ్నమైన ఉద్యోగులు కూడా ఉన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం.
- ఇప్పటికే చనిపోయిన 90శాతం మందికి పరిహారం అందించడం జరిగింది.
- 8లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. 5,33,345 మంది రైతులు నష్టపోయారు.
- తక్షణ సాయం కోసం కలెక్టర్ల వద్ద ప్రత్యేక నిధులు ఉంచాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. కడప, చిత్తూరు, నెల్లూరు కలెక్టర్ల వద్ద రూ.10కోట్లు, అనంతపురం కలెక్టర్ వద్ద రూ.5కోట్ల నిధులను సిద్ధంగా ఉంచారు.
- వరద సహాయక చర్యల విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే రూ.25లక్షల ఆర్థిక సహాయం. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు.
- వరదలు, వర్షాలు వల్ల పాక్షికంగా ఇళ్లు దెబ్బ తింటే ఇంటికి రూ.5,200లు, పూర్తిగా దెబ్బ తింటే రూ.95,000, పూర్తిగా ధ్వంసం అయిన ఇళ్ల స్థానంలో కొత్తగా ఇళ్లు మంజూరు చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించారు.
- విద్యుత్, రోడ్ల మరమ్మతులు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.
- కలెక్టర్లు, ప్రభుత్వ యంత్రాంగం మానవత్వంతో వ్యవహరించి బాధిత కుటుంబాలను లిబరల్‌గా ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు.
- పాడి పశువులు చనిపోతే ఒక్కో దానికి రూ.30,000 చొప్పున, గొర్రెలు, మేకలు చనిపోతే రూ.3000 ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.
- పాడి పశువుల కోసం పశుగ్రాసం, దాణ సరఫరా తక్షణమే ప్రారంభించాలని చెప్పారు.

- పంటనష్టాలకి సంబంధించి గణన(ఎన్యుమరేషన్) తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో ప్రారంభమైంది.
- 80శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. ఏ విత్తనంపై సబ్సిడీ కావాలన్నా సబ్సిడీపై అందించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. విత్తన తరలింపు ప్రారంభమైంది. వ్యవసాయ అధికారులు, శాస్త్రజ్ఞులు క్షేత్ర స్థాయిలో తక్షణమే సేవలు అందించాలని ఆదేశించాం.
- కడపలో ఏపీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఉంచాలని ఆదేశాలు కూడా జారీ చేశాం.
- వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చెయ్యాలని, అవసరమైన సేవలు, మందులు అందించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది.
- ఇరిగేషన్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, తక్షణమే గండ్లు పూడ్చివేతకు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.

ఏ విధంగాను అలక్ష్యం చేయకుండా పూర్తిగా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, అధికార యంత్రాంగం కూడా 24గంటలు అందుబాటులో ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి (SRI THOPUDURTHI PRAKASH REDDY) (రాప్తాడు): ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. 19వ తేదీన అనంతపురం జిల్లా చెన్నెకొత్తపల్లి మండలం, వెల్దుర్తి గ్రామం వద్ద చిత్రావతి నది ఉప్పొంగి cause way పైన దాదాపు 10 అడుగుల నీళ్లు వెళుతున్న పరిస్థితుల్లో ఆ దారి వెంట వెళుతున్న కారులో కొంతమంది యాత్రికులు చిక్కుకుని వరదలో కొట్టుకుపోయారు. ఆ కారులోని వారు 100కు డయల్ చేయగా వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై వాళ్లను కాపాడడానికి ఒక జెసిబిను తీసుకు వెళ్లింది. అయితే ఆ జెసిబి కూడా cause way పై వరద తీవ్రత తట్టుకుని బయటకు రాలేని పరిస్థితుల్లో కాపాడడానికి వెళ్లిన ఆ జెసిబికి సంబంధించిన ఇద్దరు ఆపరేటర్లు, ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ముగ్గురు సిబ్బంది, ఐదుమంది ప్రయాణీకులు, దాదాపు, పదిమంది ఆ వరదలో చిక్కుకుపోయారు.

మ.2.10

దీనికి సంబంధించి అక్కడి నుంచి మాకు ఉ. 8.00 గం.లకు మా పార్టీ నాయకులు సమాచారం ఇచ్చారు. వెంటనే ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయం తీసుకు వెళ్లారు. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అధికారులు వెంటనే స్పందించి విశాఖపట్టణం

నుంచి నేవీ హెలికాప్టర్లను తీసుకుని రావాలని ప్రయత్నం చేశారు. అయితే మా అనంతపురంకి బెంగళూరు దగ్గర అయినందు వలన మరలా ముఖ్యమంత్రి గారి నోటీసుకి తీసుకు వెళితే ముఖ్యమంత్రి గారు వెంటనే బెంగళూరులోని డిఫెన్స్ వాళ్లతో మాట్లాడి అక్కడి నుంచి నేవీ హెలికాప్టర్లను తరలించండి అని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల వలన బెంగళూరు నేవీ అధికారులతో జిల్లా ఎస్పీ గారు కాంటాక్ట్ చేసి వారితో కోఆర్డినేట్ చేసుకుని మొత్తం సిద్ధం చేశారు. అయితే అక్కడ కూడా వాతావరణం అనుకూలించక హెలికాప్టర్లు టేకాఫ్ కాని పరిస్థితి ఏర్పడింది. తరువాత కంటిన్యూయస్‌గా మన ప్రభుత్వం ఫాలో అప్ చేసి, వారి మీద ఒత్తిడి పెట్టడం వలన హెలికాప్టర్‌ని అక్కడి నుంచి తీసుకుని వచ్చి చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి వద్ద ల్యాండ్ చేశారు. రెస్క్యూ ఆపరేషన్‌కు దాదాపు మూడు గంటలు పట్టింది. డిఫెన్స్ సిబ్బంది దాదాపు 9 మంది వచ్చారు. 10,000 మంది జనాభా సమక్షంలో పదొకొండు మంది ప్రాణాలను కాపాడే నాథుడే లేడా భగవంతుడా అని అందరూ ప్రార్థిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి గారి చొరవ వలన, వారు వెంటనే స్పందించడం వలన ఆ పదకొండు మందిని రక్షించుకోగలిగాం. వరద బాధితులకు సహాయం చేసే విషయంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే విషయంలో ముఖ్యమంత్రి గారు చూపిన చొరవ, రాష్ట్ర ప్రజలపట్ల ఆయనకున్న శ్రద్ధ, ఆయనకున్న ప్రేమను, అంకిత భావాన్ని తెలియచేస్తున్నది. ఈ సందర్భంగా మా నియోజకవర్గ ప్రజల తరపున, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని ఆ భగవంతుడు చల్లగా దీవించాలి, ఆయన నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని కోరుకుంటూ మరొక్కసారి సభ్యులందరి సమక్షంలో ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఇప్పుడే గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ప్రతీ రోజు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారు అధికారులతో సమీక్షించి అవసరమైన అన్ని సహాయ చర్యలు తీసుకోమని ఆదేశించారు. ఆ ప్రకారం 8 ఎన్‌డిఆర్ఎఫ్, 8 ఎస్‌డిఆర్ఎఫ్ టీమ్స్‌ని వినియోగించడం జరిగింది. రెండు హెలికాప్టర్లను, మరొక మూడు హెలికాప్టర్లను కూడా సిద్ధంగా ఉంచారు. 19 చోట్ల వీటి ద్వారా రెస్క్యూ ఆపరేషన్స్ జరిగాయి. 294 రిలీఫ్ క్యాంప్స్ నడుస్తున్నాయి. 57,969 మందిని ఖాళీ చేయించి క్యాంపులలో ఉంచడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ క్యాంపులలో ఉన్న వారికి నాణ్యమైన వసతులు, భోజన ఏర్పాట్లు చేయడంతోబాటు ప్రతీ ఇంటికీ అంటే క్యాంపులలో ఉన్నా లేకపోయినా వారికి రూ.2000 తక్షణ ఆర్థిక సాయం అందించమని ఆదేశాలిచ్చారు. దానితోబాటు 24 గంటల్లోగా essential commodities సరఫరా చేయమని ఆదేశాలిచ్చాం. 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు చొప్పున వెంటనే ఇవ్వమని చెప్పారు. ఇదే కాకుండా పెద్దయెత్తున శానిటేషన్‌కి సంబంధించిన సిబ్బందిని ఉంచి వాళ్లందర్నీ అప్రమత్తం చేయాలని ఆదేశాలిచ్చారు. ప్రతీ విషయంలో చాలా అప్రమత్తంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందన్న విషయాన్ని తెలియచేస్తున్నాను. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటి వరకూ వ్యవసాయ పంటలు 2,63,000

హెక్టార్లు, హార్టీకల్చర్ క్రాప్స్ దాదాపు 24,000 హెక్టార్లు దెబ్బతిన్నాయి. అన్ని ప్రాంతాలు కలిపి దాదాపు 8 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లుగా అంచనాలు వచ్చాయి. ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం enumeration కూడా ప్రారంభించాం. వరదలు తగ్గుముఖం పట్టి నీరు తగ్గిన వెంటనే పూర్తిగా enumeration జరుగుతుంది. థ్యాంక్యూ.

MR.SPEAKER: Now, let us take up the Government Bills.

GOVERNMENT BILLS

2. THE ANDHRA PRADESH PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Housing on behalf of the Minister for Panchayat Raj and Rural Development, Mines and Geology to move the motion for leave to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021.

SRI CHERUKUVADA SRI RANGANADHA RAJU (MINISTER FOR HOUSING) (ON BEHALF OF THE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT, MINES AND GEOLOGY): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021”.

Those who are for the Motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

3. THE ANDHRA PRADESH SELF HELP GROUPS (SHG) WOMEN CO-CONTRIBUTORY PENSION (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Housing on behalf of the Minister for Panchayat Raj and Rural Development, Mines and Geology to move the motion for leave to introduce the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Amendment) Bill, 2021.

SRI CHERUKUVADA SRI RANGANADHA RAJU (MINISTER FOR HOUSING) (ON BEHALF OF THE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT, MINES AND GEOLOGY): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Bill, 2021".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

4. THE ANDHRA PRADESH BOVINE BREEDING (REGULATION OF PRODUCTION AND SALE OF BOVINE SEMEN AND ARTIFICIAL INSEMINATION SERVICES) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for leave to introduce the Andhra Pradesh Bovine Breeding (Regulation of Production and sale of Bovine Semen and Artificial Insemination Services) Bill, 2021.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Bovine Breeding (Regulation of Production and Sale of Bovine Semen and Artificial Insemination Services) Bill, 2021".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Bovine Breeding (Regulation of Production and Sale of Bovine Semen and Artificial Insemination Services) Bill, 2021".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

5. THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for leave to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2021.

SRI DHARMANA KRISHNA DAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2021".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

6. THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for leave to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2021.

SRI DHARMANA KRISHNA DAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION): Sir, I beg to move:

”That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

”That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

7. THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise) to move the motion for leave to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2021.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

8. SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Health, Family Welfare and Medical Education) to move the motion for leave to introduce Sri Venkateswara Institute of Medical Sciences (Amendment) Bill, 2021.

SRI ALLA KALI KRISHNA SRINIVAS (DEPUTY CHIEF MINISTER (HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): Sir, I beg to move:

“That leave be granted to introduce Sri Venkateswara Institute of Medical Sciences (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce Sri Venkateswara Institute of Medical Sciences (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

మ. 2.20

9. THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for leave to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2021.

SRI VELLAMPALLI SRINIVAS (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is Introduced.

10. THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (SECOND AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for leave to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021.

SRI VELLAMPALLI SRINIVAS (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021 is Introduced.

11. THE ANDHRA PRADESH EDUCATION (AMENDMENT) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture, Co-operation, Marketing and Food processing on behalf of the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2021.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION, MARKETING AND FOOD PROCESSING): (On behalf of the Minister for Education) Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is introduced.

12. THE ANDHRA PRADESH HIGHER EDUCAITON REGULATORY AND MONITORING COMMISSION (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture, Co-operation, Marketing and Food processing on behalf of the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2021.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION, MARKETING AND FOOD PROCESSING) (ON BEHALF OF THE MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is introduced.

13. THE MUNICIPAL CORPORTATIONS (AMENDMENT) BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration & Urban Development to move the motion for leave to introduce the Municipal Corporations (Amendment) Bill, 2021.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

“That leave be granted to introduce the Municipal Corporations (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Municipal Corporations (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is Introduced.

14. THE ANDHRA PRADESH DECENTRALISATION AND INCLUSIVE DEVELOPMENT OF ALL REGIONS REPEAL BILL, 2021.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning & Legislative Affairs to move the motion for leave to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning & Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : రెండు బిల్లులు అధ్యక్షా. Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Act, 2020, మరొకటి Andhra Pradesh Capital Region Development Authority Repeal Act, 2020. ఈ రెండు బిల్లులు కూడా collectively referred to as the said Enactment. Salient features, brief back ground into the subject ఎందుకంటే రాష్ట్రానికి ఇది చాలా ముఖ్యమైన అంశం. ప్రజలందరూ శ్రద్ధతో, ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న నేపథ్యంలో దాని brief back ground into the subject, వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముందు 1953వ సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రంగా ఏర్పడిన అనంతరం 1956 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అవతరించింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ 50, 60 సంవత్సరాల్లో జరిగిన పరిణామాలను గమనించినట్లయితే,

మొట్టమొదట తెలుగు భాష మాట్లాడేవాళ్లందరి కోసం ఒక రాష్ట్రం కావాలని ఎప్పుడో 1910, 1920 నుంచి వచ్చిన ఒక వాదన/డిమాండు కారణంగా, శ్రీ పొట్టిశ్రీరాములుగారు మరియు ఎంతో మంది ఆంధ్రుల త్యాగ ఫలితంగా 1953వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయింది. అనంతరం విశాల హృదయంతో పలు ప్రాంతాల్లో తెలుగు భాష మాట్లాడే వాళ్లందరు మనకొక రాష్ట్రం కావాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో ఫజల్ అలీ నేతృత్వంలో స్టేట్ రీఆర్గనైజేషన్ కమిషన్‌ను ఏర్పాటు అయింది. ఆ కమీషన్‌ను ఏర్పడిన తరువాత ప్రస్తుత తెలంగాణా ప్రాంతం కొంత మహారాష్ట్రలో భాగంగా ఉండి అక్కడ కొందరు తెలుగు భాష మాట్లాడేవాళ్లు ఉండేవారు. అలాగే కర్ణాటకలో కూడా కొంత తెలుగు భాష మాట్లాడేవాళ్లు ఉండేవారు. వీరందరూ కలిసి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అవతరించిన మాట అందరికీ తెలిసిన విషయమే.

అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలను గమనించినట్లయితే, గత వంద సంవత్సరాలుగా తెలుగు భాష మాట్లాడే వాళ్లందరికీ ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం, ఒక గవర్నెన్స్, ఒక పరిపాలన కావాలనే ఒక కోరిక బలంగా ఉండేది. ఇందుకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులు అంటే నార్త్ కోస్టల్ ఆంధ్రప్రదేశ్ అనుకోండి, కోస్టల్ ఆంధ్రప్రదేశ్ అనుకోండి, రాయలసీమ ప్రాంతం అనుకోండి, తెలంగాణా ప్రాంతం అనుకోండి ఇలా సబ్ రీజనల్ యాస్పిరేషన్స్ ఉన్నాయి. అంటే తెలుగు భాష మాట్లాడే వాళ్లందరికీ ఒక ప్రాంతం, ఒక పరిపాలన, ఒక రాష్ట్రం కావాలి. కానీ ఎన్నో కారణాల వలన వందల సంవత్సరాల నుంచి సెపరేట్‌గా మేము ఉన్నాము, కాబట్టి మాకు సంబంధించిన కొన్ని అవసరాలను కూడా ప్రభుత్వమే తీర్చాలనే ఒక వాదన ఉండేది. ఉదాహరణకు రాయలసీమ వచ్చేసరికి Seeded territory. 1800 సంవత్సరంలో అప్పట్లో టిప్పు సుల్తాన్‌గారు బ్రిటీష్ వారికి సీడ్ చేసిన తర్వాత వచ్చిన ప్రాంతం. అనంతపురం జిల్లా అనేది బళ్లారి జిల్లా నుంచి సగమైన ప్రాంతం. కర్నూలు జిల్లా, కడప జిల్లా ప్రత్యేకమైన జిల్లాలు. చిత్తూరు జిల్లా అనేది ఆర్కాట్ నుండి వచ్చిన కొంత నెల్లూరు ప్రాంతం నుంచి కొంత ప్రత్యేకంగా వచ్చిన ప్రాంతం. అదే విధంగా నార్త్ కోస్టల్ ఆంధ్రప్రదేశ్‌ని చూసినట్లయితే గంజాం నుంచి వచ్చిన ప్రాంతం. అదేవిధంగా కోస్టల్ ఆంధ్రప్రదేశ్ చూసినట్లయితే మొదటి నుంచి గుంటూరు, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలు ఒక ప్రాంతంగా ఉండేవి. ఇటు ప్రక్క తెలంగాణాను చూసినట్లయితే నిజాం పరిపాలన నుంచి వచ్చిన ప్రాంతం. కాబట్టి, ప్రతి ఒక్కరు ఒక ప్రక్క తెలుగు భాషను మాట్లాడుతూనే సబ్ రీజనల్ యాస్పిరేషన్స్ కలిగి ఉండేవారు. అంటే తెలుగు భాషను మాట్లాడే ప్రాంతంలోనే మాలోమాకు ఒక ప్రత్యేకత ఉంది. మా ప్రత్యేకతను గుర్తిస్తూ మా అభివృద్ధికి సమగ్రంగా ఒక పాలన ఉండాలనే ఒక వాదన ఉండేది.

మ. 2.30

ఇందులో భాగంగానే తెలంగాణ ఉద్యమం, జై ఆంధ్ర ఉద్యమం రావడం, ఆ తర్వాత మళ్లీ తెలంగాణ ఉద్యమం రావడం వల్ల భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటగా భాషా ప్రాతిపదికన

ఏర్పడిన తెలుగు రాష్ట్రం 2014వ సంవత్సరంలో రెండు భాగాలుగా విభజించడం జరిగింది. క్రీ.శ.600వ సంవత్సరంలో తెలుగువారిని ఆంధ్రులు అని పిలిచేవారు. భారతదేశంలో గుర్తింపబడిన ఆరు క్లాసికల్ లాంగ్వేజస్‌లో తెలుగు భాష కూడా ఉంది. భారతదేశంలో మాట్లాడే భాషల్లో తెలుగు భాషను నాల్గవ అతిపెద్ద భాషగా కీర్తి గడించిన భాషగా చెప్పవచ్చు. గత 60 లేదా 70సంవత్సరాల్లో కొంతమంది పాలకుల అనుభవాలను గమనించి వాటిని మన పరిపాలనలో అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ వాదం అనేది ఒక దశాబ్దం క్రింద పుట్టినపుడు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించింది. శ్రీకృష్ణ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు పర్యటించి నీటిపారుదల, విద్య, వైద్యం మొదలైన అన్ని రంగాలకు ఎన్ని నిధులను ఖర్చు చేశారో స్వయంగా చూసిన తర్వాత, వెనుకబాటుతనం వల్ల కాక చాలా గొప్పగా ఒక ప్రాంతం అభివృద్ధి చెందినది కాబట్టి వేర్పాటువాదం అనేది వచ్చిందని చెప్పడం జరిగింది. హైదరాబాదు మహానగరంగా ఏర్పడిన తర్వాత ఇంచుమించు 60శాతం రెవెన్యూ హైదరాబాదు నగరం నుంచే వస్తోందని, రాయలసీమ మరియు ఉత్తర కోస్తా జిల్లాలు మాత్రమే వెనుకబడిన ప్రాంతాలని, కోస్తాంధ్రతో సరిసమానంగా తెలంగాణ ఉందని, తెలంగాణ వాదం అనేది వెనుకబాటుతనం వల్ల కాదని, హైదరాబాదు ఒక మహానగరంగా ఏర్పడినందువల్ల మాత్రమే వేర్పాటు వాదం వచ్చిందని శ్రీకృష్ణ కమిటీ నివేదిక సారాంశం ప్రకారం తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈ రోజు గానీ, భవిష్యత్తులోగా గానీ గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా శివరామకృష్ణన్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి, Sri Sivaramakrishnan was one of the most renowned and respected officers of this country, especially in the field of Urban Development and Town Planning. ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్ వంటి రంగాల్లో అనుభవం గడించిన నలుగురు నిపుణులతో కలిసి మొత్తం 13 జిల్లాల్లో ఆయన స్వయంగా 10 జిల్లాల్లో పర్యటించారు. ఈ నివేదికను సమర్పించిన కొద్ది నెలలకే శివరామకృష్ణన్ గారు చనిపోయారు. శివరామకృష్ణన్ గారు ఈ రాష్ట్రంలో పర్యటిస్తోన్న సమయంలోనే ఆయన కేన్సర్ వ్యాధితో బాధపడేవారు. ఆ విధంగా ఆయన ఆరోగ్యం బాగా లేనప్పటికీ ఆయన ఎంతో శ్రద్ధతో తయారుచేసిన ఆ నివేదికలో ఎంత అర్థం ఉందో, ఎంత substance ఉందో మనమంతా అర్థం చేసుకోవాలి. శివరామకృష్ణన్ గారికి ఇచ్చిన ఆదేశంలో "to select the best possible place for the capital of the future state of Andhra Pradesh" అని చెబితే, ఆయన ఇచ్చిన నివేదికలో పర్టిక్యులర్‌గా ఒక ప్రాంతమని చెప్పకుండా, అభివృద్ధి వికేంద్రీకరణ ఈ రాష్ట్రానికి అవసరమని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయలేకపోవడం వల్ల చరిత్రలో ఏ విధంగా వేర్పాటువాదం వచ్చింది. ఆ విధంగా భవిష్యత్తులో రిపీట్ కాకుండా వికేంద్రీకరణ అనేది కచ్చితంగా ఉండాలని, ఏ విధంగా ఉత్తర కోస్తా, కోస్తాంధ్ర మరియు రాయలసీమ జిల్లాలు అభివృద్ధి చెందాలి, శ్రీకాళహస్తి, నడికుడి ప్రాంతాలు ఒక వెన్నెముక మాదిరిగా ఉండి చాలా సారవంతమైన భూములని ఇటువైపు, అటువైపు పరిశ్రమలు రావాలని చెబుతూ, గుంటూరు, తెనాలిలో మూడు పంటల పరిశ్రమలు పండే విపరీతమైన ధరలు కలిగిన మంచి భూములను అనవసరమైన వాటికోసం

వృధా చేయకూడదని ఆయన తన నివేదికలో చెప్పారు. అంతేగాక, గతంలో ఎదురైన చేదు అనుభవాలు మళ్లీ ఎదురు కాకుండా ఉండాలంటే రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు అభివృద్ధి వికేంద్రీకరణ, పరిపాలన వికేంద్రీకరణ చేయవలసిన అవసరముందని, శివరామకృష్ణన్ తన నివేదికలో తెలియజేశారు.

అధ్యక్షా, గతంలో ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆనాడు ప్రయివేటు సంస్థలు లేవు కాబట్టి కేంద్ర ప్రభుత్వ సంస్థలే, became the engines for development and growth. రైలు బోగీలను ఇంజన్ ఏవిధంగా ముందుకు తీసుకు వెళుతుందో, కేంద్ర సంస్థలే ఆ రాష్ట్రాలను అభివృద్ధి మార్గంలోకి తీసుకు వెళ్లడం, ఆ తర్వాత ఆ సంస్థలకు సంబంధించిన అనుబంధ సంస్థల ద్వారా ప్రైవేటు రంగమనేది అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని మనం గమనించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకు, భారత్ హెవీ ఎలక్రికల్ సంస్థ చాలా గొప్ప సంస్థని అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బి.హెచ్.ఇ.ఎల్. సంస్థను ఇస్తే, మనం ఆ సంస్థను హైదరాబాదులో పెట్టాం. అదే బి.హెచ్.ఇ.ఎల్. సంస్థను ఉత్తరప్రదేశ్‌కు ఇస్తే, వారు అలహాబాద్ లేదా లక్నో వంటి నగరాల్లో కాకుండా ఎక్కడో హరిద్వార్‌లో ఆ సంస్థను ఏర్పాటు చేశారు. ఎందుకంటే, మారుమూల కొండ ప్రాంతమైన హరిద్వార్ కూడా అభివృద్ధి చెందాలని, ఆ ప్రాంతంలో ప్రైవేటు సంస్థలు కూడా రావాలని, ఆ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థను కొండ ప్రాంతంలో ఏర్పాటు చేసింది. తమిళనాడు రాష్ట్రంలో కూడా చెన్నై నగరంలో కాకుండా తిరుచ్చిలో బి.హెచ్.ఇ.ఎల్. సంస్థను ఏర్పాటు చేశారు. ఎందుకంటే, తిరుచ్చి ఒక పెద్ద నగరంగా అభివృద్ధి జరిగి సేలం చుట్టు ప్రక్కల ప్రాంతం కూడా అభివృద్ధి చెందింది. అదే విధంగా హెచ్.ఎ.ఎల్. సంస్థను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తే ఈ సంస్థను కూడా హైదరాబాదు నగరంలో పెట్టారు. ఈ సంస్థను ఒడిశా రాష్ట్రంలో భువనేశ్వర్ నగరంలో కాక మారుమూల గిరిజన ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని, కొన్ని అనుబంధ సంస్థలు అక్కడ కూడా ఏర్పాటు చేయవచ్చని కోరాపుట్‌లో పెట్టారు. అదే విధంగా మహారాష్ట్రకు హెచ్.ఎ.ఎల్. సంస్థను ఇస్తే, ముంబాయి, పుణె లేదా నాగపూర్‌లో కాకుండా నాసిక్ ప్రాంతం అభివృద్ధి చెందాలని నాసిక్‌లో ఆ సంస్థను ఏర్పాటు చేశారు.

మ. 2.40

ఈ రోజు మహారాష్ట్రలో సోలాపూర్ చూసినట్లయితే టెక్స్‌టైల్స్, కొల్హాపూర్ చూసినట్లయితే పౌల్ట్రీ, అహ్మద్‌నగర్‌లో చూసినట్లయితే Automobile ancillaries, పుణె చూసినట్లయితే ఆటోమొబైల్, సాఫ్ట్‌వేర్, ముంబయి చూసినట్లయితే కాస్మోపాలిటన్ మహానగరం, ఈ విధంగా చేసుకోగలిగారంటే ఇదంతా వికేంద్రికీకరణ వలన జరిగింది. ఇలా కాకుండా వాళ్లు మన మాదిరిగానే ఒకే స్థానం, ఒకే స్థలం అని పెట్టి ఉంటే ఈ రోజు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక అంత పెద్ద రాష్ట్రాలు అయ్యేవి కాదు. ఈ రోజు ఇవన్నీ మనం చూసి నేర్చుకుని, పరిపాలనలో అనుభవాలన్నీ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీకు తెలియజేస్తున్నాను.

ఈ విధంగా చూసినట్లయితే మనకు Indian Drugs and Pharmaceuticals Limited (IDPL). ఈ రోజు ఫార్మా రంగంలో హైదరాబాదు is one of the biggest places in the Country. ఈరోజు గమనించినట్లయితే హైదరాబాదులో ఉండే వివిధ ప్రైవేటు రంగ ఫార్మసీ సంస్థలు ఏవైతే ఉన్నాయో, వారంతా ఇదివరకూ ఐడిపిఎల్‌లో పనిచేసిన ఉద్యోగులే. రెడ్డీ ల్యాబ్స్‌తో కలుపుకుని ప్రతి ఒక్కరూ కూడా ఇదివరకూ ఐడిపిఎల్‌లో పనిచేసిన ఉద్యోగులే. Standard Organics అని ప్రారంభించి ఆ తరవాత రెడ్డీ ల్యాబ్స్ అయింది. ఈవిధంగా ఎవరిని చూసినా కూడా former employees of IDPL. IDPL ను మనం హైదరాబాదులో పెట్టుకున్నాం. సేమ్ థింగ్ బిహార్‌కు ఇస్తే లక్నోలో, అలహాబాదులో పెట్టకుండా ముజఫర్‌పూర్ అనే ఊరిలో పెట్టుకున్నారు. అదే విధంగా ఉత్తరప్రదేశ్‌కు ఐడిపిఎల్ ఇస్తే కొండ ప్రాంతంలో ఉన్న రిషికేష్‌లో పెట్టుకున్నారు.

ఈ విధంగా చూసినట్లయితే Hindustan Machine Tools (HMT), Bharat Dynamics Limited (BDL), Electronics Corporation of India Limited (ECIL), Bharat Electronics Limited (BEL), Mishra Dhatu Nigam Limited (MIDHANI) మనకు సంబంధించిన డిఫెన్స్ ఎక్విప్‌మెంట్, National Fertilizer Corporation (NFC), National Mineral Development Corporation (NMDC), National Remote Sensing agency (NRSA), National Geophysical Research Institute (NGRI), National Fisheries Development Board (NFDB), Defence Metallurgical Research Laboratory (DMRL), Hindustan Computers Limited (HCL), Defence Electronics & Research Laboratory (DLRL), Defence Research & Development Laboratory (DRDL), Centre for Cellular and Molecular Biology (CCMB), Indian Institute of Chemical Technology (IICT) & Defence Research and Development Organisation (DRDO). ఇవన్నీ కూడా తీసుకెళ్లి హైదరాబాదులో పెట్టడం వల్ల హైదరాబాదు గొప్ప మహా నగరం అయిపోయింది. కలిసి ఉన్న ఆంధ్రప్రదేశ్ అయితే ఇంకా పెద్ద గొప్ప నగరం అయ్యే పరిస్థితి ఉండేది. కానీ, మిగతా రాష్ట్రమంతా ఏమయింది అధ్యక్షా? మిగతా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు లాగ ఎదగలేకపోయాము. ఈ రోజు ఆ అనుభవాల నుంచి మనం నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈవిధంగా చూసినట్లయితే ఈ రోజు 90శాతం ప్రైవేటు రంగ సంస్థలన్నీ, Bharat Heavy Electricals Limited (BHEL), Hyderabad Industries Ltd (HIL), Indian Drugs and Pharmaceuticals Limited (IDPL), Hindustan Mineral Products (HMP), Bharat Dynamics Limited (BDL), Electronics Corporation of India Limited (ECIL), Bharat Electronics Limited (BEL), Mishra Dhatu Nigam Limited (MIDHANI), Nuclear Fuel Complex (NFC), ఇట్లా చెప్పుకుంటూ పోతే వీటన్నిటికీ సంబంధించిన ancillary industries అన్నీ హైదరాబాదుకు వచ్చాయి. అందుకనే హైదరాబాదు నగరాన్ని చూసినట్లయితే ప్రతి రోడ్డు, ముంబయి–హైదరాబాదు రోడ్డును చూసినట్లయితే కూకట్‌పల్లి వైపు అంతా BHEL కు సంబంధించిన ancillary units, అదేవిధంగా ECIL వైపు నాగ్‌పూర్ రోడ్డులో కొన్ని ancillary units. ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన ancillary units. కాబట్టి ఆల్‌మోస్ట్ 90శాతం ప్రైవేటు పెట్టుబడులు హైదరాబాదుకు వచ్చాయి.

అదేవిధంగా సాఫ్ట్‌వేర్ చూసినట్లయితే, సాఫ్ట్‌వేర్‌కు ఒరిజినల్‌గా CMC Computers, HCL, ECIL అక్కడికి రావడం వలన ఈ Environment of Electronics and Software and Computerization రావడంతో ఈ రోజు సాఫ్ట్‌వేర్ డెవలప్ అయింది. 2013–14 విభజన అయ్యే సమయానికి రూ.57,000కోట్ల సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ మనకు ఉమ్మడి రాష్ట్రంలో ఉంటే, రూ.56,500కోట్లు ఓన్లీ హైదరాబాదులోనే ఉంది. మిగతా రూ.500కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిది. ఈ విధంగా హైదరాబాదు అభివృద్ధి చెందింది.

ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ చూసినట్లయితే Indian Institute of Technology (IIT), Indian School of Business (ISB), Triple IT (IIIT), NALSAR, BITS, The Tata Institute of Social Sciences (TISS) అన్నీ హైదారాబాదులోనే ఉన్నాయి. ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా చేయలేదు. అన్నీ డివైడ్ చేసి ఒక్కొక్క సంస్థను, ఒక్కొక్క ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌ను ఒక్కొక్క చోట పెట్టుకున్నారు. మనం మాత్రం అన్నీ తీసుకుపోయి హైదరాబాదులో పెట్టుకున్నాము. ఈ రోజు ఇవన్నీ అనుభవాలు. అందుకనే జస్టిస్ శ్రీకృష్ణ గారు ఏమి చెప్పారంటే, అన్నీ ఒక చోట పెట్టడం వలన, ఒకేచోట కాన్‌సన్‌ట్రేట్ అయినందు వలన వేర్పాటువాదం ప్రారంభమయిందని చెప్పారు. In fact, it is a rare case where under developed have not asked for separation, it is the developed that have asked for separation. దీనివలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండే సుమారు 60శాతం రీసోర్సెస్ అన్నీ కూడా Hyderabad Metropolitan Development Area (HMDA) నుంచి వస్తే, మిగతా 40శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు రావడం జరిగింది. కాబట్టి జస్టిస్ శ్రీకృష్ణగారు ఏమి చెప్పారంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా తక్కువ పురోగతి చెందింది, because, they have concentrated purely on the entire development in one area. ఈ పరిస్థితిలో 2014లో రాష్ట్ర విభజన జరిగిన తరవాత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి అధ్యక్షతన మరొక్కసారి ఇదే బాటలో మొదలుపెట్టారు. అంటే, ఇంత అనుభవం పెట్టుకుని, ఇంత అనుభవంతో ఇన్ని రకాల ఉదాహరణలున్నా కూడా మళ్లీ ఇదే బాట. అదీ ఏ విధంగా అంటే, జస్టిస్ శివరామకృష్ణన్‌గారు స్పష్టంగా చెప్పిన తరవాత కూడా నివేదికను బేఖాతరు చేసి, అసెంబ్లీలో కనీసం టేబుల్ కూడా చేయకుండా, అసెంబ్లీలో చర్చకు రాకుండా వాళ్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు మనం ఏమి అడుగుతున్నాము? మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతా కూడా, శ్రీకాకుళం జిల్లా, కృష్ణా జిల్లా అంత అభివృద్ధి చెందాలి, విజయనగరం జిల్లా, గుంటూరు జిల్లాతో సమానంగా ఉండాలి, చిత్తూరు జిల్లా నెల్లూరు జిల్లాతో సమానంగా ఉండాలి. సమానంగా అభివృద్ధి కావాలనే ఆలోచన ఏ పాలకులైనా ఆటోమేటిక్‌గా వస్తుంది. అయితే చంద్రబాబునాయుడుగారికి మాత్రం ఆ ఆలోచన రానందువలన, ఆయన వేసిన ప్లాన్ ప్రకారం రాజధానిని 7,500 చదరపు కిలోమీటర్లలో కట్టాలనుకున్నారు. ఈ రోజు ముంబయిను గమనించినట్లయితే థానే, కల్యాణ్, నవీ ముంబై, ఉల్లాస్‌నగర్, మీరా మొత్తం ముంబయి చుట్టూ అంతా లెక్కేస్తే కూడా 4,300 చదరపు కిలోమీటర్లకు మించి ఉండదు. అయితే

చంద్రబాబునాయుడుగారు ఊహించిన ఒక మిథ్. బాహుబలి సినిమాలో ఉన్నట్లు రాజధాని 7,500 చదరపు కిలోమీటర్లు, అది కూడా దానంతట అదే అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

అధ్యక్షా, 2014లో రాష్ట్ర విభజన అయ్యేటప్పటికి రెవెన్యూ డెఫిసిట్ ఉందని ప్రతిరోజూ వాళ్లు చెప్పలేదా? రెవెన్యూ డెఫిసిట్ ఉండి మన జీత భత్యాలకు ఇబ్బందుండి, ఆ ఐదు సంవత్సరాల పాటు వాళ్ల పాలనలో ఎటువంటి మౌలిక వసతులు, ఒక సాలిడ్ డెవలప్‌మెంట్ లేకుండా చేశారు. 2019లో మన ప్రభుత్వం ఏర్పడిన తరవాత మన దురదృష్టవశాత్తు వాళ్లు ఇచ్చిన లెగసీ అప్పులు, వాళ్లు మనకు ఆనవాయితీగా ఇచ్చిన అప్పులు, రెవెన్యూ లేని పాలనతోపాటు రెండు సంవత్సరాల నుంచి కొవిడ్‌తో అల్లాడుతున్నాము. వాళ్లేదో అభివృద్ధి చేసేవాళ్లు అని మాత్రం చెబుతారు. ముంబయి నగరం కంటే రెండింతలు కడతారట. అసలు ఎప్పటినుంచి ముంబయి అయింది? 33,000ఎకరాలు అనవసరంగా అమాయకుల నుంచి తీసుకోవడమే కాకుండా 50,000ఎకరాల భూమిని వాళ్లు మళ్లీ అరణ్య భూమిని వాడకానికి తెచ్చుకుంటామని చెప్పి ఒక ప్రతిపాదన పెట్టారు. అంటే, ఇంతైనా చిత్తశుద్ధి, ఆలోచన, ఫోకస్ లేకుండా, ఒక ఫ్యూచర్ గురించి ఆలోచించకుండా ఇంత అన్యాయమైన పరిస్థితుల్లో 2019లో మన ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారు నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఆ నిపుణుల కమిటీలో Prof. Dr. Mahaveer, Professor of Planning, Dean (Academic), School of Planning and Architecture, New Delhi, మెంబరు. ఈ రోజు భారతదేశంలో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్‌లో ఆల్‌మోస్ట్ ఉన్నతమైన ఇన్‌స్టిట్యూషన్ అది, దానికి ఆయన హెడ్. Dr. Anjali Mohan, Urban and Regional Planner. అంజలీ మోహన్‌గారిని అడిగితే ఎవరైనా చెబుతారు. అదేవిధంగా Prof. Shivananda Swamy, CEPT- Ahmedabad, CEPT is one of the most renowned organizations. Prof. K.T. Ravindran, SPA (Retd.), Delhi School of Architecture, Delhi. and Dr.K.V.Arunachalam, Retd. Chief Urban Planner, Chennai వీళ్లు సభ్యులుగా నిపుణుల కమిటిలో ఉన్నారు. ఇదీ మనం వేసిన నిపుణుల కమిటి. వాళ్ల Terms of Reference ప్రకారం ఇంతవరకు చేసిన అభివృద్ధి, ప్లాన్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ ఒకసారి రెవ్యూ చేసి రాబోయే కాలంలో రాష్ట్రాన్ని సరైన మార్గంలో, ఒక ప్రాక్టికల్లీ పాసిబుల్ మార్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఒక నివేదిక ఇవ్వమని అడిగాము.

తెలుగుదేశం ప్రభుత్వం కూడా కమిటీని వేసింది. ఆ కమిటీలో ఐదు మంది వ్యాపారస్తులను పెట్టారు. పేర్లు చెబితే బాగుండదు. ఒకరు విత్తానాల వ్యాపారం, ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇంకొకరు పరిశ్రమలు పెట్టేవాళ్లు. అలా ఒక ఐదారుగురిని పెట్టి ఒక ప్లాన్ వేసి, ఆ ప్లాన్ ప్రకారం చేద్దామని అనుకున్నారు. మేము వేసిన నిపుణుల కమిటీలో చూడండి అధ్యక్షా. ఎక్కడ డా.మహావీర్, ఎక్కడ డా. అంజలీ మోహన్, ఎక్కడ శివానంద స్వామి, ఎక్కడ కె.టి. రవీంద్రన్, ఎక్కడ డా.కె.వి. అరుణాచలం. వారు వేసిన కమిటీలో ఎక్కడ విత్తనాలు, ఎక్కడ పరిశ్రమ, ఎక్కడ వ్యాపారం, ఎక్కడ రియల్ ఎస్టేట్, ఎక్కడ సినిమా?

మ.2.50

Expert Committee రిపోర్ట్ ఇచ్చిన తరవాత మనకున్న consulting services KPMG, E&Y, Colin Mackenzie category లో ప్రపంచంలోవుండే టాప్ ఫైవ్‌లో Boston Consulting Group ఒకటి. Expert Committee ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఈ రాష్ట్రానికి అభివృద్ధి మార్గం, రాజధాని సూచించమని కోరాం. రాజధాని ఒక్కటే అని మా ప్రభుత్వం అనుకోలేదు. State capital is one portion, రాజధాని మనకు centric అనేది ఎప్పుడూ లేదు. రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలి అందులో రాజధాని ఒక చాప్టర్ మాత్రమే. రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలని మా ప్రభుత్వ ఉద్దేశం. ఎక్కడో శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మారుమూల గ్రామంలో ఉండే ఒక సామాన్య రైతు కూడా బాగుండాలనే ఆలోచన చేశాం తప్ప గత ప్రభుత్వం మాదిరి రియల్ ఎస్టేట్ ఆలోచన ఎప్పుడూ చేయలేదు.

తదనంతరం Boston Consulting Group ఒక సమగ్ర నివేదిక ఇచ్చింది. ఆ నివేదికలో ఒక్క రాజధాని అంశమే కాదు, అన్ని అంశాలు కవర్ చేశారు. ఆ నివేదికలో గత ప్రభుత్వం 50,000 ఎకరాలలో రాజధాని కడతామని, దానికి లక్ష కోట్ల రూపాయలు అవుతాయని, 50,000 ఎకరాలు అనేది conservative land, 33,000 plus 50,000 acres లెక్కేస్తే ముంబయి, న్యూయార్క్, సింగపూర్ అంతకు రెండింతలు, లండన్ అంత మూడింతలు చేస్తామని లెక్కేస్తే మనకు కాగితాలు కూడా చాలవు. ఊహించుకోడానికి బాహుబలి ఆలోచన కూడా చాలదు. ఈ లక్ష కోట్లు అనేది బేసిక్. గత ప్రభుత్వం చెప్పిన 50,000 ఎకరాలకు కనీసం రోడ్లు, కాలువలు, త్రాగు నీరు, మురుగునీటి శుద్ధి చేయడానికి లక్ష కోట్ల రూపాయలు అయితే, కరెంట్, ఇతర మౌలిక సదుపాయాలకు ఇంకా ఎక్కువ కావల్సి వస్తుంది. Can we afford this? is it possible? దీనిని మనం చేయగలుగుతామా?

Boston Consulting Group సమగ్ర నివేదిక ఇచ్చిన తరవాత ఒక High Power Committee ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం మాదిరి రేపు ఉదయం అనుకొని రియల్ ఎస్టేట్ కంపెనీతో మాట్లాడడం, చేయడం, అలా చేయలేదు. మా ప్రభుత్వం ముందుగా Expert Committee, next Boston Consulting Group, after that High Power Committee ఏర్పాటుచేసింది. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజాస్వామ్యంలో రాజకీయ నిర్ణయంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు High Power Committee లో మంత్రులను సభ్యులుగా పెట్టారు. గత ప్రభుత్వం High Power Committeeలో డైరెక్టుగా వ్యాపారస్థులను పెట్టింది. వాళ్ల మాదిరి మా ప్రభుత్వం వ్యాపార నిర్ణయం తీసుకోలేదు. ఆ కమిటీలో బాధ్యత గల మంత్రులకు, కమిటీలో పోర్ట్‌ఫోలియోస్ వచ్చిన తరవాత వారు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, one way forward కు మనం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని వచ్చిన తరవాత, అన్నింటినీ సమగ్రంగా ఆలోచన చేసిన తరవాత వికేంద్రీకరణ తప్పకుండా జరగాలని మా ప్రభుత్వం భావించింది. జస్టిస్ శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ ఇచ్చిన

రిపోర్టులు కరెక్ట్, ప్రపంచంలో ప్రతి ఒక్కరూ రాజధాని విషయంలో పాటిస్తున్నది కరెక్ట్, చంద్రబాబు నాయుడు గారు చేసిన ఆలోచన తప్పు అని చాలా క్లియర్‌గా తేలింది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

వికేంద్రీకరణలో భాగంగా లోకల్ జోన్స్‌గా సెపరేట్ జోన్స్, సెపరేట్ బోర్డ్స్ పెట్టి ఆ బోర్డుల ద్వారా ఉత్తర కోస్తా, కోస్టల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అనుకున్నాం. ఏవైతే constitutional functions ఉంటాయో, అంటే one of the most important Constitutional function is Legislative Function. ప్రజాస్వామ్యానికి మూలం శాసన వ్యవస్థ. ఆ తరవాత Executive Function, next Judicial Function. పరిపాలనకు మూలం శాసన వ్యవస్థే కాబట్టి, ఇక్కడే, ఇదే అమరావతి ప్రాంతంలో ఉండాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఆనాడు నిర్ణయించారు. కార్యనిర్వాహణ వ్యవస్థ విశాఖపట్నంలో ఉండాలని అనుకున్నాం because Vizag is already a city. It has good connectivity, good reputation, facilities, Steel Plant, Eastern Naval Command, Ship Yard భారతదేశంలో ఉండే చాలామంది ప్రజలు ఆల్‌రెడీ అక్కడ ఉన్నారు, అది ఒక పెద్ద నగరం. కొంత పుష్ ఇస్తే అది ఒక మహా నగరంగా ఏర్పడి ఈస్ట్‌కోస్ట్‌లో త్వరలో one of the biggest cities అయ్యే అవకాశం ఉంది. ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుందనే ఉద్దేశంతో Executive Capital వైజాగ్ అని అనుకున్నాం.

శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం in Rayalaseema, Kurnool should have a judicial area అని అన్ని పార్టీలు దానికి తమ సమ్మతి తెలిపాయి. అందుకే హైకోర్టు కర్నూలులో పెట్టేందుకు నిర్ణయించాం. దాన్ని అనవసరంగా తప్పు పడుతున్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, అన్ని చోట్ల అందరం కలవాలి. సంవత్సరంలో ఇక్కడే అమరావతిలో శాసనసభ సమావేశాలను జరుపుకుంటాం. అవసరం అనుకున్నప్పుడు వైజాగ్‌లో ప్రభుత్వ పరిపాలన ఉంటుంది. కోర్టుకు సంబంధించి కర్నూలులో హైకోర్టు పెట్టుకోవచ్చునని 1937లోనే నిర్ణయం అయ్యింది. వాస్తవానికి గతంలో కర్నూలు రాజధానిగా ఉండేది. మన కాలనీల్లో, సందుల్లో ఉండే fair price shop ను మారిస్తే ఒప్పుకుంటారా? ఆనాడు బ్రాడ్ మైండ్‌తో హైదరాబాదు ఒక గొప్ప నగరం, అందరం కలిసి హైదరాబాదును అభివృద్ధి చేసుకుందాం, Hyderabad is more apt అనే ఉద్దేశంతో కర్నూలు ప్రజలు విశాల హృదయంతో రాజధాని మార్చరాదని ఒక్క మాట కూడా చెప్పలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఏపీసీఆర్‌డీఏ యాక్ట్‌ను Amaravati Metropolitan Region Development Area (AMRDA) గా మార్చాం. జోన్స్, ప్రాంతాలు, నగరాలు comprehensive గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రతిపక్షం చేసిన రాజకీయాల వల్ల, ప్రాంతీయతత్వాన్ని కొంతమందిలో రెచ్చగొట్టి, కొంతమందిలో లేని ఆలోచనలు తెచ్చారు. 2019 నుంచి వారు మాట్లాడానికి వేరే సబ్జెక్ట్ లేదు.

మా పార్టీకి కనీవినీ ఎరుగని విపరీతమైన మెజారిటీ, 151 అసెంబ్లీ సీట్లు రావడం, ప్రతిపక్షంలో ఉన్న దాదాపు 20 మంది సభ్యులు మా పార్టీలోకి రావాలని ఉంది. మా పార్టీలోకి రాకూడదని ఒకరిద్దరు ఉంటారు తప్ప మిగతావారందరూ రావాలని అనుకొంటున్నారు. అంతే కాకుండా లోకల్‌బాడీ ఎన్నికల్లో ఎంత మెజారిటీ వచ్చిందో మనందరికీ తెలుసు. ప్రతి ఒక్క దాన్ని గమనించినట్లైతే, ప్రజలందరూ చాలా వరకు ఎలాంటి కుల మత భేదాలు, ప్రాంతీయతత్వం లేకుండా ప్రతి ఒక్కరూ పూర్తిగా మా ప్రభుత్వంపై, మా ముఖ్యమంత్రి గారిపై సంపూర్ణ నమ్మకంతో, గౌరవంతో వన్‌సైడ్ కావడంతో ప్రతిపక్షానికి సబ్జెక్ట్ లేక రాజధాని అంశాన్ని జగన్మోహన్‌రెడ్డి గారు ఒక సబ్జెక్ట్‌గా తీసుకున్నారు.

ప్రజల్లో కొంతమంది అమాయకులు ఉంటారు, వారిని అనవసరంగా రెచ్చగొడుతూ, హైదరాబాదు నుంచి కొంతమంది, ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది వచ్చి రైతుల ముసుగు కింద వారందరూ నటిస్తుండటం రకరకాలుగా మనం చూస్తున్నాం. టీవీల్లో చూసినా, దీక్షా శిబిరాలకు వెళ్లి చూసినా కూడా మనవాళ్లు ఎవరైనా గమనిస్తే వాస్తవానికి అక్కడ ఏమి జరుగుతుందో చెబుతారు.

ఏది ఏమైనా మన ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. ఒక గొప్ప నిర్ణయం తీసుకునేటప్పుడు, ఆ గొప్ప నిర్ణయంలో ఒక శాతం, రెండు శాతం, మూడు శాతం ప్రజల్లో ఎందుకు వ్యతిరేక ఆలోచన ఉండాలని, మరొకసారి వారిని కలుద్దాం, అందరితో సంప్రదించి నూటికి నూరు శాతం అందరితో కలిసిమెలిసి సంతోషంతో, ఆనందంతో కూడిన కొత్త ఆంధ్రప్రదేశ్‌ను చేస్తాం. ఆ ఒక శాతం, రెండు శాతం రైతులు, ప్రజలు ప్రతిపక్షం ప్రలోభాల వల్ల, ప్రభావం వల్ల వారికి ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటికి సమాధానం చెబుదామని, సమగ్రంగా, హేతుబద్ధతతో పరిష్కరించుకోవాలని చూస్తున్నాం. పాత అనుభవాలు చేదు అనుభవాలుగా ఉండరాదు. 2014 నుంచి 2019 వరకు పేరుకు ఆంధ్రప్రదేశ్ కానీ కొత్త ఆంధ్రప్రదేశ్ కాదు, కొత్తదనం అనేది లేదు, వారికి పాతదనమే ఉంది.

ఏదైతే రీజియన్ ఉందో అందులో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేసుకుంటూ, అన్ని ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ సంతోషంగా కలిసిమెలిసి కొత్త ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటుచేయడానికి ముందుకు వెళతామని తెలియజేస్తున్నాను. We will re-visit, we will re-look ఎంతో ఉదారతత్వంతో, ఎంతో ఔదార్యంతో ఈ బిల్లును రిపీల్ చేస్తున్నాం. ఎందుకు రిపీల్ చేస్తున్నారని కొంత మంది అడగవచ్చు, ఎందుకంటే కొంతమందికి కొన్ని ప్రశ్నలు ఉండొచ్చు వాటికి సమాధానం చెప్పి క్లియర్ చేస్తాం. వికేంద్రీకరణ జరగడం కచ్చితంగా అన్నది ప్రాథమిక లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంటూ, పలు ప్రాంతాల్లో ఉండే వారందరూ సమానంగా భాగస్వాములు అయ్యే విధంగా ఏర్పాటు చేస్తూ, రాష్ట్రాన్ని మంచి మార్గంలో ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో ఈ రిపీల్ యాక్ట్‌ను తీసుకొచ్చాం.

మ.3.00

ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఈ విషయాన్ని కూలంకషంగా అర్థం చేసుకుంటారనే నమ్మకం నాకు ఉంది. ఆ కారణం వలన రిపీల్ యాక్ట్ పెట్టడం జరిగింది. థ్యాంక్యూ.

(అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, ఎటువంటి పరిస్థితుల్లో మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నామో బుగ్గన రాజేంద్రనాథ్ గారు చాలా సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. 1953-56 వరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా కర్నూలు ఉండేది. ఆ రోజుల్లో గుంటూరులో హైకోర్టు ఉండేది. ఆ తరవాత 1956లో కర్నూలు నుంచి రాజధానిని, గుంటూరు నుంచి హైకోర్టుని రెండూ హైదరాబాదుకు ఏ రకంగా తీసుకొని వెళ్లారో చూశాం. కాబట్టి అక్కడి ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని శ్రీబాగ్ ఒడంబడిక, శ్రీబాగ్ ఒప్పందాలు చేసుకొని ఆరోజుల్లో రాయలసీమకు న్యాయం చేస్తామని చెప్పారు. ఇవన్నీ బుగ్గన రాజేంద్రనాథ్ గారి ప్రసంగంలో చాలా సుదీర్ఘంగా వివరించారు. తరవాత ఈ ప్రాంతంలో రాజధాని పెట్టడానికి గత ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి హయాంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం అప్పట్లో controvercial అని తెలుసు. అప్పట్లో అన్ని రకాలుగా శ్రీకృష్ణ కమిటీ నివేదికను ఉల్లంఘించి చేశారని తెలుసు. అయినా కూడా ఇక్కడ 50వేల ఎకరాల్లో రాజధాని నిర్మించాలని గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు కూడా చెబుతున్నాను. ఈ ప్రాంతమంటే నాకు ఎటువంటి వ్యతిరేకత లేదు. నా ఇల్లు ఇక్కడే ఉంది.

(అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

In fact, ఈ ప్రాంతమంటే నాకు ప్రేమ కూడా. కానీ ఒక్కటి ఆలోచన చేయాలి. ఈ ప్రాంతం అటు విజయవాడకు దగ్గర కాదు ఇటు గుంటూరుకు దగ్గర కాదు. ఇక్కడ నుంచి గుంటూరుకి 40కి.మీలు ఉంటుంది. అటు విజయవాడకు 40కి.మీలు ఉంటుంది. ఇక్కడ బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోడ్లు, కరెంటు, డ్రైనేజీ ఎస్టాబ్లిష్ చేయడానికి మాత్రమే అయ్యే ఖర్చు గత ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎకరాకు రూ.2కోట్లు. 50వేల ఎకరాలు X 2కోట్ల రూపాయలు అంటే లక్ష కోట్ల రూపాయలు అని లెక్క వేశారు. లక్ష కోట్ల రూపాయలు అనేది ఈ రోజు లెక్కల ప్రకారం. ఇది కట్టడానికి ఆ లక్ష కోట్లు తెచ్చి రాజధాని నిర్మాణం చేయాలంటే పదేళ్లు పడుతుందో, ఇరవై ఏళ్లు పడుతుందో తెలియదు గానీ, పదేళ్లు పోతే ఈ లక్ష కోట్ల రూపాయల విలువ ఈ రోజు అయ్యే ఖర్చు ప్రకారం పదేళ్లు పోతే అది ఆరు లక్షల కోట్ల రూపాయలో ,ఏడు లక్షల కోట్ల రూపాయలో అవుతుంది. అంటే కనీసం రోడ్లు వేయడానికి, డ్రైనేజీకు, కరెంటు ఇచ్చేందుకు మన దగ్గర డబ్బులు లేని పరిస్థితులు ఉంటే, ఇక్కడ రాజధాని అన్న ఊహా చిత్రం సాధ్యమవుతుందా? ఈ రకంగా ప్రజల్ని మిస్‌లీడ్ చేయడం ధర్మమేనా? అసలు మనకంటూ, మన

పిల్లలకంటూ ఏవైనా ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉందా? ఒక సిటీ, ఎస్టాబ్లిష్‌మెంట్ అనేది ఎప్పటికి వస్తుంది? చదువుకున్న మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎప్పుడూ పెద్ద నగరాలైన హైదరాబాదుకో, బెంగళూరుకో, చెన్నైకో వెళ్లాల్సిందేనా? ఎప్పటికీ మనకు మార్పు ఉండదా? ఈరోజు రాష్ట్రంలో ఉన్న పెద్ద సిటీ విశాఖపట్నం. ఇటువంటి పెద్ద సిటీలో ఆల్‌రెడీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు ఉన్నాయి. అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. కొద్దిగా సుందరీకరణ మీదనో, వసతుల మీదనో, సదుపాయాల మీదనో, కాస్త వాల్యూ అడిషన్ చేస్తే చాలు. ఆ నగరం కనీసం ఈ రోజు కాకపోయినా ఐదేళ్లకో, పదేళ్లకో కచ్చితంగా హైదరాబాదు లాంటి పెద్ద నగరాలతో పోటీపడే పరిస్థితి ఉంటుంది.

(అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఇది వాస్తవమైన పరిస్థితి. ఇటువంటి వాస్తవాలను గుర్తెరిగే ఇక్కడ రాష్ట్రంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, రాష్ట్రం పూర్తిగా అభివృద్ధిలో పరిగెత్తాలనే ఉద్దేశంతో, తాపత్రయంతోనే విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ పెట్టాలని, ఈ ప్రాంతంలో ఆకాంక్షలు ఉన్నాయి కాబట్టి ఇక్కడ లెజిస్లేటివ్ రాజధాని పెట్టాలని భావించారు. 1953-56 వరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా కర్నూలు ఉండేది. అటువంటి రాజధానిని అక్కడ నుంచి షిఫ్ట్ చేశారు. అప్పటి నుంచి వాళ్ల ఆకాంక్షలు కూడా ఉన్నాయి. వాళ్ల ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకొని వాళ్లకు మంచి చేయాలనే ఉద్దేశంతో జ్యుడీషియల్ కేపిటల్‌లో భాగంగా హైకోర్టును కర్నూల్‌లో పెట్టాలని, మూడు ప్రాంత ప్రజలకు అన్ని రకాలుగా డీసెంట్రలైజేషన్ ద్వారా మంచి చేయాలనే తాపత్రయంతో అడుగులు ముందుకు వేశాం. అటువంటి పరిస్థితుల మధ్య ఈ రోజు ఏమేమి జరిగాయో మన కళ్ల ముందు చూస్తున్నాం. దాదాపు రెండున్నర సంవత్సరాలుగా ఈ ఆలోచన మనం చేసినప్పటి నుంచి చూస్తే రకరకాలుగా దీనిని వక్రీకరిస్తూ, రకరకాలుగా దీనిని ట్విస్ట్ చేస్తూ, అపోహలు క్రియేట్ చేస్తూ, న్యాయపరమైన చిక్కులు క్రియేట్ చేస్తూ, రకరకాలుగా దీనిని తీసుకుపోతున్నారు. ఆ నేపథ్యంలో ఈ ప్రకటన నేను చేయాల్సి వస్తోంది. రాజధాని వికేంద్రీకరణ బిల్లు ఆమోదం పొందిన వెంటనే మూడు ప్రాంతాలకు న్యాయం చేసేలా మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభమై ఉంటే, దాని నుంచి మంచి ఫలితాలు ఈపాటికే అందుబాటులోకి వచ్చి ఉండేవి. నాటి శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో వెనుకబడిన ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాలు కూడా సమాన అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో వికేంద్రీకరణ బిల్లును ప్రవేశపెట్టారు. గతంలో ఒక్కచోటే పూర్తిగా కేంద్రీకరణ పరిస్థితుల ఉండడం, దానిని ఎంతగా వ్యతిరేకించారో 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా ప్రస్ఫుటమైంది.

మ.3.10

మరోసారి హైదరాబాదు లాంటి ఒక సూపర్ కేపిటల్ మోడల్ వద్దేవద్దని, అటువంటి చారిత్రక తప్పిదానికి ప్రభుత్వం పాల్పడరాదని ప్రజల తీర్పు స్పష్టం చేసింది. కాబట్టి వికేంద్రీకరణ సరైన విధానమని బలంగా నమ్మి అడుగులు ముందుకు వేశాం. అన్ని ప్రాంతాలు, అన్ని కులాలు, అన్ని మతాలు వీరందరి ఆశలు,

ఆకాంక్షలు పరిగణనలోకి తీసుకుని వాటిని ఆవిష్కరించింది కాబట్టే మన ప్రభుత్వాన్ని గడచిన ఈ రెండున్నర సంవత్సరాలలో జరిగిన ఏ ఎన్నికలు తీసుకున్నా కూడా ప్రజలు ఈ ప్రభుత్వాన్ని మనసారా దీవిస్తూ వచ్చారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, వికేంద్రీకరణకు సంబంధించి అనేక అపోహలు, అనుమానాలు, అనేక కోర్టు కేసులు, న్యాయపరమైన వివాదాలు, దుష్ప్రచారాలు ఇలా ఈ రెండేళ్ల కాలంలో వీటినే ప్రచారాలు చేశారు. అందరికీ న్యాయం చెయ్యాలన్న ప్రభుత్వ సదుద్దేశాన్ని పక్కన పెట్టి, కొందరికి అన్యాయం జరుగుతుందన్న వాదనను కొంతమంది ముందుకు తొయ్యడం మనమంతా మన కళ్లతో చూశాం. ఇటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లో, ఈ నేపథ్యంలో వికేంద్రీకరణ అవసరాన్ని మూడు రాజధానులకు సంబంధించిన బిల్లులోని ప్రభుత్వ సదుద్దేశాన్ని విపులంగా వివరించేందుకు చట్ట పరంగా, న్యాయ పరంగా, అన్ని సమాధానాలను బిల్లులోనే పొందుపరిచి బిల్లుని మరింత మెరుగుపరచేందుకు, అన్ని ప్రాంతాలకు, అందరికీ విస్తృతంగా వివరించేందుకు, ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు అవసరమైతే వాటిని కూడా పొందుపరచేందుకు, ఇంతకుముందు ప్రవేశపెట్టిన బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకుని, ఇంతకుముందు చెప్పిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని మళ్లీ పూర్తి సమగ్రమైన, మెరుగైన బిల్లుతో సభ ముందుకు వస్తుంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

విస్తృత, విశాల ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాము. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021be taken into consideration”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is Considered.

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4 and Clasue 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4 and Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is adopted and Clauses 2 to 4 and Clause 1, Enacting Formula and Long Title formed part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (**MINISTER FOR FINANCE, PLANNING & LEGISLATIVE AFFAIRS):** Sir, I beg to move:

“That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021be passed”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Repeal Bill, 2021be passed”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 3.15PM to meet again at 9.00 a.m. on Tuesday, the 23rd November, 2021)